WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, అక్టోబర్ 29, 2024 | సంపుటి - 21 | సంచిక 41 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## తెలంగాణలో రాజకీయ కలకలం

### ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు

### జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ

**హైదరాబాద్, నినాదం:**

జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందర గోళం తారాస్తాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపి స్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నా రంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది..? మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది.

4లో..



## దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ

స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు

ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు



# తరుగు పేరుతో కోతలు విధిస్తే సహించం

- ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాలకు బోనస్
- దీపావళి నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభం
- మంథని వ్యవసాయ మార్కెట్, ఎక్లాస్పూర్ లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28(నినాదం):**

ధాన్యం సేకరణ సజావుగా సాగాలని, తరుగు పేరుతో రైతుల ధాన్యంలో కోతలు విధిస్తే సహించేది లేదని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని ఏఎంసి, ఎక్లాస్పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర విషయంలో ఎలాంటి నష్టం కలగకుండా పౌర సరఫరాల సంస్థ, మార్కెటింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. రైస్ మిల్లుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాలకు రూ.500లు బోనస్ ఇస్తామన్నారు. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కాలేదని దిద్దుబాటు చర్యలతో సమస్యను పరిష్కరి స్తామన్నారు. రైతులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబ డులు సాధించే విధంగా రైతులకు మేలు చేసేందుకు డ్రోన్ ఫార్మింగ్ పైలట్

తరువాయి 2లో



## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

- 2026 కొనసాగనున్న ప్రక్రియ
- చివరిసారిగా 2011లో లెక్కలు



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28(నినాదం):**

2లో..

దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావి స్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడిరచాయి. ఇది 2026 వరకూ కొన సాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడిర చాయి. జనగణన పూర్తి కావడానికి దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహిం చనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడి రచే అవకాశం ఉందని సమాచారం.

## నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

### అశాంతిని సృష్టించేందుకు కొందరు యత్నం: సిపి

**హైదరాబాద్,అక్టోబర్28(నినాదం):**

హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తు న్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావే శాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తరువాయి 2లో

# జీరో పర్యవేక్షణం కోట్ల సొమ్ము కృష్ణార్పణం



- పెద్దపల్లి కేంద్రంగా దర్జా దగా
- టపాసుల మాటున నిలువుదోపిడి
- నాణ్యత లేకున్నా.. బిల్లులివ్వకున్నా
- తనిఖీలకు తావుండదు, తాయిలాలకు కొదవుండదు

**పెద్దపల్లి రూరల్ అక్టోబరు 28(నినాదం):**

సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో కోట్ల రూపాయల జీఎస్టీ సొమ్ము కృష్ణార్పణమవుతోం దని సర్వత్రా ఆవేదన వ్యక్తమవుతోంది. టపాసుల దందాలో ఆరితేరిన జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి లెక్కా పత్రంలేకుండా దందాను సాగిస్తు న్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. పట్టణ శివారులో పలు గోదాములు ఏర్పాటు చేసి వాటిని భారీ స్టాక్ పాయింట్లుగా మార్చాడు. గడిచిన కొన్నేళ్లుగా చుట్టుప్రక్కలగల సుమారు ఐదు జిల్లాలకు టన్నుల కొద్దీ సరుకు సప్లై చేస్తున్నాడు.ఈ క్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లకు భారీగా జీ ఎస్టీ ఎగ్గొడుతూ టపాసుల ప్రియుల జేబులకు సైతం చిల్లులు పెడుతున్నాడు. ఏడాది పొడవునా పూర్తి బహిరంగంగా ఇది జరు గుతున్నా పట్టించుకునేవారు కరువయ్యారు.

### అంతా నో సేఫ్టీయే..

పరిమితికి మించి స్టాక్ ఉంచి రిటైల్ అమ్మకాలు జరుపుతున్నాడు.ఈ క్రమంలో వినియోగదారులు అక్కడకు వచ్చిన సమయంలో ఏదేనీ ఫైర్ జరిగితే దానిని నిలువరించేందుకు సరిపడా పరికరాలు కూడా లేవని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.నా నృత పాటించని ఊరూ పేరూలేని వేలాది కంపనీల టపాసులను

తరువాయి 2లో

## రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

### డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ



**హైదరాబాద్,అక్టోబర్28(నినాదం):**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభ మైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

2లో..

## ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

### సచివాలయ ముట్టడికి యత్నం

### పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు




**హైదరాబాద్,అక్టోబర్28(నినాదం):**

రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కాని స్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటా లియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివా లయం వద్దకు బయలుదేరారు.

తరువాయి 2లో



## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

### గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ

2లో..

**వదోధర,అక్టోబర్ 28(నినాదం):**

ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబ రుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు.

## సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

- బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు
- ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
- సిఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, అక్టోబర్ 28(నినాదం):**

జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకు న్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వ హించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది.

## ముంపుపై ఆగని మహారాష్ట్ర రైతుల పోరాటం

- గత ప్రభుత్వం ప్రాజెక్టుతో నిండా ముంచింది
- భూముల రిసర్వే చేసి న్యాయం చేయాలే
- జస్టిస్ ఘోష్ కమీషన్‌కు సిరొంచ రైతుల లేఖ



2లో..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బరాజ్ కింద మహారాష్ట్ర వైపు భూములు కోల్పోయి ముంపుకు గురయ్యే రైతులు తమ పోరాటం ఆపలేదు. ప్రభుత్వాలు మారినా తమ సమస్యకు పరిష్కారం చూపక పోవడంతో మళ్లీ మహారాష్ట్ర రైతులు ఆందోళ నలకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండల కేంద్రం నుంచి మహా రాష్ట్రలోని సిరోంచకు చెందిన రైతులు తమకు జరిగిన అన్యాయం, ఆవేదనను జస్టిస్ ఘోష్ కమీషన్‌కు లేఖ పంపుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారు మీడియాతో మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్రపూరితం గానే తమకు అన్యాయం చేసిందని ఆరోపిం చారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో గడ్చిరోలి జిల్లా సిరొంచ తాలుకాలోని సుమారు 10 గ్రామాలకు చెందిన భూమిని సేకరించారని, నిర్మాణానికి ముందే సర్వే చేసిన అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చారని బాధిత రైతులు వాపోతున్నారు.

## 400కుపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

### అప్రమత్తమైన జాతీయ దర్యాప్తు సంస్థ

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది.

# వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురూ

**మొదటిపేజీ తరువాయి**

ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్–82, ఆర్టికల్–170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడిరది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది. దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# ముంపుపై ఆగని మహారాష్ట్ర రైతుల పోరాటం

**మొదటిపేజీ తరువాయి**

మేడిగడ్డ విషయంలో కనీస సూత్రాలను కూడా పాటించకుండా అధికారులు తక్కువ భూమి ముంపునకు గురవుతుందని తప్పుడు నివేదికలు తయారు చేసి తమ జీవితాలతో ఆడుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట అధికారులు మేడిగడ్డ కోసం తమ గ్రామాలకు చెందిన 373.80 హెక్టార్ల భూమి మాత్రమే అవసరం పడుతుందని అంచనా వేశారని అయితే బ్యారేజీ నిర్మాణం పూర్తయిన తరువాత అదనంగా మరో 500 హెక్టార్ల వరకు భూమి ముంపునకు గురవుతోందని రైతులు చెప్తున్నారు. అప్పటి తెలంగాణ ప్రభుత్వం మొదట గుర్తించిన 373.80 హెక్టార్లలో కేవలం 234.91 హెక్టార్లకు మాత్రమే పరిహారం చెల్లించిందని, 138.91 హెక్టార్ల భూమికి మాత్రం డబ్బులు చెల్లించలేదని దీంతో తాము ఏళ్ల తరబడి ఆందోళనలు కొనసాగిస్తే మహారాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని సొంత నిధులను కెటాయించిందన్నారు. అయితే అదనంగా ముంపునకు గురవుతున్న భూమిపై తమ ఆందోళనలతో సర్వే చేయించినప్పటికీ నోటిఫై చేయలేదని అన్నారు. దీంతో తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము ఉపాధి కోల్పోయామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి తమ ప్రాంత రైతుల విషయంలో ప్రత్యేక చొరవ చూపాలని వారు కోరారు. అదే విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ విషయంలో ముంపుకు గురై నష్టపోతున్న రైతులకు న్యాయం జరిగేలా జస్టిస్ ఘోష్ కమీషన్ ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రత్యేక బృందాలతో సర్వే చేయిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని రైతులు చెబుతున్నారు. ఈ విషయంపై తాము జస్టిస్ ఘోష్ కమీషన్‌కు లేఖ ద్వారా తమ గోడును విన్నవించామని వారు తెలిపారు.

# 400కుపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

**మొదటిపేజీ తరువాయి**

ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. 'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ.1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ.3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

# నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

బిఎన్‌ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్`1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# సిఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్పీ సిబ్బందిని మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జీరో పర్యవేక్షణం కోట్ల సొమ్ము కృష్ణార్పణం



**మొదటిపేజీ తరువాయి**

ఇక్కడ పెద్ద ఎత్తున అమ్ముతున్నారు.వీటి మూలంగా ఏదేనీ ప్రమాదం జరిగితే అడిగేందుకు దిక్కూ మొక్కూ ఉండదు.గతంలో ఆయా ప్రాంతాల్లో జరిగిన ఈ తరహా ప్రమాదాల్లో బాధితులెవ్వరికీ నష్టపరిహారం లభించిన సందర్భాలే లేవు. ఒక రకంగా ఇది వినియోగదారుని హక్కుకు బంగం కలిగించటమే అవుతుందని పలువురు భావిస్తున్నారు.కనుక తర్వాత విచారించేబదులు ప్రమాదానికి ముందే జాగ్రత్త పడటం అన్నివిధాలా మంచిదని,ఆదిశగా సంబంధిత అధికారులు చర్యలకు ఉపక్రమించాలని సామాజికవాదులు డిమాండ్ చేస్తున్నారు.

## కిలోల లెక్క ఖిలాడీ మొక్క..

అమ్ముతున్న అన్ని టపాసుల ప్యాకెట్లపై వాటి ధరలు ముద్రించి ఉన్నా, ఇక్కడ అమ్మకాలు మాత్రం కిలో,అరకిలో అంటూ ఎక్కడాలేని విధంగా టపాసులు అమ్ముతున్నారు. దీనిమూలంగా అటు వినియోగదారునికి,ఇటు ప్రభుత్వానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతోంది.ఈ తరహా టెక్నిక్ లు ప్రయోగించే సదరు ఈ ఖిలాడీ మొక్క కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని స్థానికంగా అభిప్రాయముంది.

**నిర్మొహమాటంగా ఫిర్యాదు చయండి..**

**సిటిఓ శైలజ, రాజన్నసిరిసిల్ల జిల్లా**

నిర్వాహకులు అమ్మే ప్రతీ ఐటంకు ఖచ్చితంగా జీ ఎస్టీ బిల్లు ఇవ్వాలి,అలా జరగని పక్షంలో వినియోగదారులు నిర్మొహమాటంగా ఫిర్యాధు చేయాలి.మీ ఫిర్యాధు ఆధారంగా తప్పకుండా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. అంతేకాకుండా మేమూ ఆకస్మిక తనిఖీలు చేపడతాం.

# రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి**

రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండిరగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

# ప్రధాన పత్రికలకు ధీటుగా నినాదం

## పాత్రికేయుల కృషే కారణం • సీఈవో మోహన్ పూసాల



**పెద్దపల్లి, అక్టోబర్ 28(నినాదం):**

తెలుగు రాష్ట్రాలలో ప్రధాన పత్రికలకు ధీటుగా 'నినాదం' పత్రిక నిలుస్తున్నదని ఆ పత్రిక సీఈఓ మోహన్ పూసాల అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉన్న పాత్రికేయుల కృషి వల్లనే నినాదం ఇలా పోటీ ఇవ్వగలుగుతున్నదని ఆయన స్పష్టం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తర తెలంగాణ పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పెద్దపల్లి ప్రతినిధి కొట్టె రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాల మీద చర్చ జరిగింది. ఏ రాజకీయ పార్టీకి అనుసంధానంగా లేకుండా స్వతంత్ర పత్రికగా నినాదంకు ఎంతో గుర్తింపు ఉన్నదని ఆయన అన్నారు. సమాజంలో నెలకొని ఉన్న అనేక రుగ్మతల మీద పాత్రికేయులు మాత్రమే పోరాటం చేయగలరని మోహన్ అన్నారు. చట్టం, న్యాయం అనుసరించి కొత్త ఒరవడితో వార్తలు అందించేందుకు అందరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మరింత వృత్తి నైపుణ్యం అవసరం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో పత్రికలు చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయని, అందువల్ల ఇప్పుడున్న పత్రికల పాత్రికేయులకు మరింత వృత్తి నైపుణ్యం అవసరమని స్టేట్ బ్యూరో దుస్స శివప్రసాద్, సెంట్రల్ డెస్క్ ఇంచార్జ్ సతీష్ అన్నారు. ప్రతి వార్తను పాత్రికేయుడు మాత్రమే కరెక్ట్ గా జడ్జ్ చేయగలరని వారన్నారు. వార్తలు డెస్క్ కు పంపేముందు అన్ని విధాల పరిశీలించాల్సిన బాధ్యత సదరు రిపోర్టర్ దేనని వారు స్పష్టం చేశారు. ప్రత్యేక కథనాలు, ఇన్వెస్టిగేషన్ జర్నలిజంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టి నినాదం పత్రిక అభివృద్ధిలో మరింత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నినాదం లోని పాత్రికేయులంతా ఓ కుటుంబంలా ఉండడం అభినందనీయమని వారన్నారు. సమావేశానంతరం సీఈఓ మోహన్ పూసాల, స్టేట్ బ్యూరో శివప్రసాద్, సెంట్రల్ డెస్క్ ఇంచార్జ్ సతీష్ లను పాత్రికేయులు సన్మానించారు.



# తరుగు పేరుతో కోతలు విధిస్తే సహించం

**మొదటిపేజీ తరువాయి**

ప్రాజెక్టును మంథని నియోజకవర్గం లో చేపట్టబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కరెంట్ ఇబ్బందులు లేకుండా సబ్ స్టేషన్ లను నెలకొల్పమన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న గోదాముల సామర్థ్యం పెంపుకు చర్యలు తీసుకుంటామన్నారు. పేదలు మంచి చదువులు చదువుకునేందుకు సమీకృత విద్యాలయాలు నిర్మిస్తున్నామని, కార్పొరేట్ స్కూల్ లకు ధీటుగా ఉంటాయన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని దీపావళి పండగ రోజున ప్రారంభించబోతున్నామని తెలిపారు.దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తున్నామని, గ్రామ సభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు.

**ఎకో పార్క్ పనులకు శంకుస్థాపన**

సింగరేణి సంస్థ రామగుండం–3 ఆధ్వర్యంలో జి.ఎం. కార్యాలయ సమీపంలో 9 హెక్టార్ల విస్తీర్ణంలో రూ.3.56 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఎకో పార్క్ కు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు, ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సింగరేణి సంస్థకు




వచ్చిన లాభాల్లో కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా భాగస్వాములను చేశామన్నారు. గోదావరిఖని లోని సింగరేణి మెడికల్ కళాశాలలో 7 శాతం సీట్లు ఉద్యోగుల పిల్లలకు వచ్చేవిధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఎకో పార్కునందు సుందరీకరణ కోసం వివిధ రకాల మొక్కలు నాటడమే కాకుండా బట్టర్ ఫ్లై గార్డెన్, లైటింగ్, వాటర్ ఫౌంటేన్లు, పక్షుల సందర్శన కేంద్రం ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు ఈ ఎకో పార్కు నిర్మాణ పనులకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే వారి దృష్టికి తీసుకురావాల న్నారు.అనంతరం జి.యం. కార్యాలయంనందు మహిళా ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రెచ్ (శిశు సంరక్షణ కేంద్రం) భవనాన్ని ప్రారంభించి, మహిళా ఉద్యోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటరమణ పాల్గొన్నారు.

**అస్వస్థకు గురైన బాలికలను పరామర్శ**

ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో అస్వస్థతకు గురైన బాలికలు కోలుకునే వరకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంత్రి పరామర్శించారు. ఆసుపత్రిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారిని ఇంచార్జి పెట్టి బాలికలకు అందిస్తున్న చికిత్సను పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. బాలికల తల్లి దండ్రులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పా మన్నారు. బాలికలు ఒకే సారి అస్వస్థతకు గురి కావడానికి గల కారణాలను ఆరా తీస్తున్నామన్నారు. సమీపంలో గల డంప్ యార్డ్ ను తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు. 53 మంది బాలికలు క్షేమంగా ఉన్నారని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో కోలుకునే వరకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైద్యులు, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. మంత్రి వెంట ఆర్డీవో గంగయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, లున్నారు.

# ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాతీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పు



కొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

# ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రోడ్డెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రోడ్డెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADOL JUNIOR CIVIL JUDGE CUM ADOL METROPOLITAIN MAGISTRATE JUDGE, MALKAIGIRI DISTRICT AT KHUSHAIGUDA
0.5. NO. 998 OF 2024

Between:
Bala Narasaiah Raula ...Plaintiff
And
The Tahsildar, Keesara Medchal-Malkajgiri District, T.S., & another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that, the Plaintiff has filed the above Suit before the Hon'ble II Addl. Junior Civil Judge -Cum 11 Addi. Metropolitan Magistrate Malkajgiri District at: Khushaiguda and Suit for Declare the Plaintiff is the sole Legal Heir of Late R. Anasuya & Declare the Suit Schedule property is belongs to Plaintiff, and the above matter is posted to 04-11-2024 for appearance of Defendant No. 2 in the above said Suit, if, you fail/s to attend the above Court on above said date, the matter will be heard and decided against Defendant No. 2.

// BY ORDER OF THE COURT//
J. RAJESWAR (Advocate)
M.Com. L.L.M,
H.No. 20-112/A, ROAD NO.4,
SHARADA NAGAR,
RANGA REDDY DISTRICT
AT:: HYDERABAD, PIN: 500060
CELL NO. 9346468920
Place: Hyderabad, Dated: 28-10-2024

IN THE COURT OF THE XII ADDL.DISTRICT JUDGE, RANGA REDDY DIST :: AT L.B.NAGAR
IA No 875 OF 2024
IN
AS No 414 OF 2015

Between:
1. Smt.Kadmanchi @ Sanyasi Chandramma, W/o.Late Laxmaiah,
2. Smt.Anurasi Sugunamma, W/o. Lingalah,
3. Smt. Anurasi Yadamma, W/o.Ramulu,
All are residents of Mall Village, Yacharam Mandal, Ranga Reddy District.
4. Smt.Kondapally Kalamma, W/o. Jangaiah, R/o.Yelugommula Village, Kalwakurthy Mandal, Mahabubnagar District.
5. Smt.Anurasi Salamma, W/o.Jangala, R/o.Gummadavelly Village, Kandukur Mandal, Ranga Reddy District.
6. Smt.Surigi Andalu, W/o.Basha, R/o.Devarakonda Village and Mandal, Nalgonda District.
7.Smt.Anurasi Laxmamma, W/o. Saidulu, R/o.Gurrampode Village and Mandal, Nalgonda District.
….Petitioners/ Appellants
AND
1.Kadamanchi @ Sanyasi Sandamma, W/o.Late Ramulu,
2.Kadamanchi @ Sanyasi Narsimha, S/o.Late Ramulu,
3. Kadamanchi @ Sanyasi Raju, S/o. Narsimha,
4. Kadamanchi Yadagiri, S/o. Narsimha,
5. Smt.Kadamanchi @ Sanyasi Jangamma,W/o.Late Venkatalah,
6.Kadamanchi @ Sanyasi Mahesh, S/o.Late Venkatalah,
7. Kadamanchi @ Sanyasi Bujji, D/o.Late Venkatalah,
All are residents of Mall Village, Yacharam Mandal, Ranga Reddy District.
8. Smt. Tatikonda Ramulamma W/o.Gajjalalah, R/o.Thukkuguda Village, Maheshwaram Mandal, Ranga Reddy District,
9.Smt. Anurasi Salamma, W/o.Anjalah, R/o.Mall Village, Yacharam Mandal, Ranga Reddy District.
10. Smt.Kadamanchi @ Sanyasi Yellamma, W/o.Late Pentalah, R/o.Erven village, Madgula Mandal, Mahabubnagar District.
11. Smt. Ballapatha Yadamma, W/o.Laxmalah, R/o.H.N.11-3-, Mahammadguda, Warasiguda, Secunderabad.
12. Smt. Kallem Keshamma, W/o.Mutyalu, R/o.Erven Village, Madgula Mandal, Mahabubnagar District.
13.Smt.Anurasi Laxmamma, W/o.Ramchandralah, R/o. Brahmanpally Village, Madgula Mandal, Mahabubnagar District
14.Kadamanchi @ Sanyasi Anjaneyulu, S/o.Late Pentaiah, R/o.H.No.11-3-7/, Mahammad guda, Warsiguda, Secunderabad
15. Varanasi Laxmalah, S/o.Parandamulu,
16.Varanasi Krishnaiah S/o.Laxmalah,
17.Varanasi Sri Ramulu, S/o.Laxmalah,
All are r/o. Utlapally H/o. Mutcherla (v) Kandukur Mandal, R.R.District. 18. Smt. Nidanakavi Venkatamma, w/o.Somalah, R/o.Kadthal Village, Amangal Mandal, Mahabubnagar District.
19.Smt.Kadamanchi Suguna mma, W/o.Krishnalah, R/o.Utlapally H/o.Mutcherla Village, Kandukur Mandal, R.R.District.
…Respondents/ Respondents

Please take notice that the above named Petitions/ Appellantsha vefiled a petition under Order 41 Rule 27 R/w 151 of CPC to receive andadmitthe documents as additional evidence in the above appeal and the saidIANo. 875/2024 in AS No. 414/2015 has been posted on 11-11-2024for yourcounter if any and disposal. Hence, you are make it convenient to appear before theHon'bleCourt, on 11-11-2024 at 10:30 AM. Otherwise the matter will be decidedinyour absence.

\\ By order of the court \\
M/s. G. CHANDRA SHEKAR REDDY
Advocates
Plot No. 66, RTC Colony,
Champapet, Hyderabad –79.

## కాలనీలలో పట్టపగలే విద్యుత్ వెన్నెల



అల్వాల్: అక్టోబర్28 (నినాదం న్యూస్) అల్వాల్ రాంనగర్ కాలనీ, సరస్వతినగర్ కాలనీ, ఎం ఈ ఎస్. కాలనీలలో గత నెల రోజులుగా వెలుగుతున్న వీది దీపాలు ఫలువురు పలుమార్లు జిహెచ్ఎంసి (04021111111)వారికి టైమర్ ఇష్యూ. పై పిర్యాదు చేసినప్పటికిని స్పందన శూన్యం. అంతర్గత సమాచారం ప్రకారం స్ట్రీట్ లైట్ల మెయింటనెన్సు కంట్రాక్టు ముగిసిందని మరియు టైమర్ సిబ్బంది స్ట్రైక్ లో ఉన్నారని ఏది ఏమైనప్పటికిని నిరంతరం వెలుగుతున్న వీది లైట్ల వలన విద్యుత్తు దుర్వినియోగం అవుతుంది. సంబందిత జిహెచ్ఎంసి సిబ్బంది తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకొని సమస్యను అదిగమించాలి కాలనీ వాసులు కోరుతున్నారు.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI
చెర్లపల్లి బ్రాంచ్, ఇం.నెం. 2-10-219, ఇ.సి. నగర్, చెర్లపల్లి, హైదరాబాద్-500051.
ఫోన్: 040-29550440
ఇ-మెయిల్: cherlapally.telangana@bankofindia.co.in

తాకట్టు పెట్టిన బంగారు ఆభరణములు/ఆర్టికల్స్ బహిరంగ వేలము ప్రకటన

క్రింద తెలిపిన బంగారం రుణగ్రహీతలు, వారి చట్టబద్ధ వారసులు, బంగారు ఆభరణముల/ఆర్టికల్స్ వ్యాపారవేత్తలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు వారు బ్యాంకు నుండి పొందిన రుణ బకాయి మొత్తమును చెల్లించమని బ్యాంక్ ద్వారా పలుమార్లు రిమైండర్లు/నోటీసులు పంపినసూ చెల్లించుటలో విఫలమైనారు.
కావున వారు బంగారు రుణఖాతాలలో (నేటి వరకు వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలు/వ్యయములతో) ఉన్నవారి బకాయిలను వెంటనే చెల్లించుటలో విఫలమైనచో వారు తాకట్టు పెట్టిన బంగారు అభరణములు/ఆర్టికల్స్ బ్రాంచ్ ఆవరణములో బహిరంగ వేలం వేయబడునని ఈ నోటీసు ద్వారా ప్రచురించడమైనది. ఇందుకు సంబంధించి రుణగ్రహీతలకు ఏదైన అసౌకర్యము లేదా ఇబ్బంది ఏర్పడినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు మరియు ఎవరేని రుణగ్రహీతల నుండి ఎటువంటి ఆరోపణలను లేదా వినతులను అనుమతించబడవు.
ఆసక్తి గల వ్యక్తులు బిడ్డింగ్‌లో పాల్గొనుటకు ధరావత్తు సొమ్ముగా తేది: 13.11.2024 న సా. 04.00 గం॥ల వరకు లేదా ఆలోగా దిగువ తెలిపిన బ్రాంచ్‌కు రూ. 5000/- (రూపాయలు ఐదు వేలు మాత్రమే) డిపాజిట్ చేయవెలను. తుది బిడ్డింగ్‌లో గెలుపొందిన వ్యక్తులు వెంటనే బ్యాంకుకు పూర్తి మొత్తం చెల్లించవలెను. విఫలమైనచో అంతకుముందు చెల్లించిన ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును. ఒక వేళ బిడ్డింగ్ ధరకు తక్కువైనచో లేదా సరిపోనట్లు గమనించినచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా వేలమును రద్దు చేయుటకు బ్యాంక్ వారికి పూర్తి హక్కులు కలవు. తదుపరి అవసరమైనచో ఎటువంటి ముందస్తు కారణం తెలపకుండా పైన తెలిపిన షెడ్యూళ్ళను వేలం తేది, సమయ లేదా ప్రదేశం మార్చుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కులు కలవు.

| ఖాతా నెం. | రుణగ్రహీత పేరు | బంగారు ఆభరణాల గరిష్ఠ బరువు | బంగారు ఆభరణాల నికర బరువు | రుణము మొత్తం రూ. లలో | బంగారు ఆభరణముల రిజర్వు ధర |
|---|---|---|---|---|---|
| 5711737100001271 | జెల్ల రాంబాబు | 22.250 గ్రాములు | 18.690 గ్రాములు | రూ. 68,120/- UCI + ఛార్జీలు | రూ. 1,26,414/- |

తేది: 28.10.2024, ప్రదేశం: చెర్లపల్లి, సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

Muthoot Finance
వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్
GSTN - 36AABCT0343B1ZZ
Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 08.11.2024,10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 15.11.2024,02:00PM, వేలం చిరునామా : సూర్యపేట్ - ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-4-249/154/డి, డి1, ఇ మరియు ఎఫ్ శివసాయి కాంప్లెక్స్, కుడకుడ రోడ్, సూర్యపేట్, 508213 (సూర్యపేట్ జిల్లా) (3483)**
హుజూర్ నగర్(TE)(4788)- MDL- 192, TWS- 6, నేరేడుచర్ల(TE)(4479)- MHL- 216, SRS- 37, 311, సూర్యాపేట(AP)(3483)- MAL- 22542, 23692, MDL- 434, SRS- 55, 117, 304, MDD- 210, SBS- 67, సూర్యాపేట - చర్చ్ రోడ్(5001)- MHL- 756, సూర్యాపేట - నల్లాల భావి రోడ్డు(3517)- MAL- 20111, 21054, MSL- 30819,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హుజూర్ నగర్(TE)(4788)- MHL- 2429, నేరేడుచర్ల(TE)(4479)- MSL- 13391,

**2వ వేలం తేదీ : 16.11.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-3-53/4 నెహ్రూ సెంటర్, మెహబూబాబాద్, 506101 (మహబూబాబాద్ జిల్లా) (3176)**
మహబూబాబాద్-నెహ్రూ సెంటర్(3176)- MAL- 29110, 29783, మహబూబాబాద్ - బస్ స్టాండ్ రోడ్(4885)- MAL- 4325, 6477, 6478, MHP- 98, MSL- 3931, 4102, MDL- 46, SRS- 32, మరిపెడ బంగ్లో(TE)(4713)- MAL- 11997, 15286, MDL- 286, తొర్రూర్(AP)(3758)- MSL- 14000, MHL- 309, SRS- 82, 26, BTN- 48, డోర్నకల్(TE)(5094)- MAL- 930, SRS- 30,

**2వ వేలం తేదీ : 14.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #8-7-152 నుండి 158, మొదటి అంతస్తు, సునీల్ థియేటర్ పక్కన, స్టేషన్ రోడ్ -506002 (వరంగల్ జిల్లా) (2241)**
హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- MAL- 15497, 15551, MSL- 37424, 37607, MDL- 786, MHL- 78, 576, 1458, 1522, SRS- 86, 195, 233, 234, 268, 740, SBS- 94, హనంకొండ-సైమ్ నగర్(2257)- MAL- 10249, MHP- 372, MSL- 26051, 26052, 26345, MDL- 310, MHL- 701, SRS- 64, 66, 136, 345, MDD- 308, TMS- 44, WBP- 225, హనంకొండ-సుబేదారి(3794)- MSL- 19614, 20108, MDL- 252, MHL- 1052, SRS- 140, 52, 174, కాశీబుగ్గ(AP)(4435)- MHL- 711, నర్సంపేట్(AP)(3997)- MAL- 12205, 13063, MDL- 312, MHL- 153, SRS- 58, 187, పర్కల్(AP)(3371)- MAL- 19517, MSL- 20613, MDL- 583, SRS- 1, 378, MDD- 188, TMS- 14, వరంగల్-హనంకొండ-NGOs కాలనీ(2780)- MSL- 28494, 28781, 28871, MDL- 456, MHL- 496, 975, SRS- 120, 121, వరంగల్-స్టేషన్ రోడ్(2241)- MAL- 10656, MDL- 145, MHL- 757, SBS- 15, వరంగల్-SVN రోడ్(2240)- MAL- 6079, MHP- 66, MSL- 11973, MDL- 75, MDD- 159, వరంగల్-అండర్ బ్రిడ్జ్ రోడ్(2253)- MAL- 13990, 15249, 15299, MSL- 28224, 29240, NCA- 68, SRS- 191, 231,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- హనంకొండ-ఏనుగులగడ్డ(2469)- MAL- 18010, హనంకొండ-సైమ్ నగర్(2257)- MSL- 29986, 30054, 30684,

**2వ వేలం తేదీ : 15.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-102, మొదటి అంతస్తు, హైదరాబాద్ మెయిన్ రోడ్, స్టేషన్ ఘన్‌పూర్ - జనగాం, తెలంగాణ-506143 (జనగాం జిల్లా) (2860)**
జనగాం(AP)(3302)- MHP- 200, పాలకుర్తి(TE)(5037)- MAL- 1907, స్టేషన్ ఘన్పూర్-(AP)(2860)- MAL- 17257, MHL- 1035, SRS- 45, MDD- 101,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- జనగాం(AP)(3302)- MHL- 3707, స్టేషన్ ఘన్పూర్-(AP)(2860)- MSL- 22371, 22639,

**2వ వేలం తేదీ : 13.11.2024,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-94, మస్జిద్ చరస్తా, పెద్దపల్లి, 505172 (పెద్దపల్లి జిల్లా) (4005)**
గోదావరిఖని(AP)(3085)- MSL- 26717, 27263, SRS- 175, 500, MDD- 56, పెద్దపల్లి(AP)(4005)- MAL- 7989, రామగుండం(AP)(3864)- MAL- 7743, 8556, MSL- 15755, 15918, MHL- 749, 816, SRS- 216, 198, మంథని(TE)(4837)- MHP- 47, MSL- 3299, MHL- 251, 367, SRS- 226, 162, WBP- 58, BTN- 29,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- గోదావరిఖని(AP)(3085)- MSL- 32696,

**2వ వేలం తేదీ : 13.11.2024,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్తు, ఇన్స్‌పెక్షన్ బంగ్లా దగ్గర, ఎస్.హెచ్. రోడ్ నెం.7, మంచిర్యాల్ -504208 (మంచిర్యాల్ జిల్లా) (3594)**
చిన్నూర్(AP)(3700)- MAL- 17809, 19084, MHL- 763, SRS- 344, లక్షెట్టిపెట్(AP)(4334)- MDL- 55, 56, SRS- 31, మంచిర్యాల్-ఇన్స్పెక్షన్ బంగ్లా(3594)- MSL- 23547, SRS- 138, 561, 734, మంచిర్యాల్(AP)(2488)- MDL- 584, MHL- 283, SRS- 99, నస్పూర్(TE)(4986)- MAL- 1955, SRS- 46, TMS- 27,

**2వ వేలం తేదీ : 16.11.2024,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం. 6-4-88, 1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా) (1627)**
అశ్వారావుపేట(AP)(3279)- MDL- 55, భద్రచలం(4223)- MSL- 14349, MDL- 140, MHL- 362, SRS- 74, 227, కొత్తగూడెం(AP)(1627)- MDL- 339, పాల్వంచ(AP)(2492)- MSL- 17970, MDL- 95, ఎల్లందు(AP)(3435)- MAL- 21440, 22585, SBS- 40, మణుగూరు(TE)(4602)- MAL- 4901, 5708, 5766, MDL- 201, MHL- 591, 807, 919, SRS- 17, 315, MDD- 29, TON- 13,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- భద్రచలం(4223)- MSL- 21642, MHL- 4723,

**2వ వేలం తేదీ : 13.11.2024,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం: 3-1-879 నుండి 884, మొదటి అంతస్తు, సి.వి.ఆర్.ఎస్. రోడ్, కరీం నగర్-505001 (కరీం నగర్ జిల్లా) (2260)**
చొప్పదండి(AP)(4440)- MSL- 7806, MHL- 471, 669, 706, గంగాధర X రోడ్డు(AP)(4025)- MAL- 9589, SRS- 358, హుజురాబాద్(AP)(2936)- MAL- 15159, SRS- 36, 70, 202, జమ్మికుంట(AP)(4044)- MSL- 18033, 18332, కరీంనగర్-గడియార స్తంభం(2611)- MHP- 300, MDL- 445, MHL- 483, 862, 953, WBP- 133, కరీం నగర్-CVRN రోడ్(2260)- MSL- 23595, MHL- 745, SRS- 226, కోతిరాంపూర్(TE)(4709)- MAL- 3061,

**2వ వేలం తేదీ : 16.11.2024,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162, మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) (4265)**
ఖమ్మం - డిపో రోడ్డు(5036)- TON- 15, ఖమ్మం(1015)- SRS- 282, 305, మధిర(AP)(2311)- MAL- 9029, MSL- 13937, MDL- 165, MHL- 261, 421, SRS- 256, 286, MDD- 111, సతుపల్లి(AP)(3138)- MAL- 9048, 9800, MSL- 13469, MHL- 989, SRS- 89, వైర(TE)(4751)- MHL- 191, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MSL- 13839, MHL- 208, SRS- 68, ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MAL- 8518, నేలకొండపల్లి(TE)(4755)- SRS- 74,
Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- ఖమ్మం-ముస్తఫా నగర్(3638)- MSL- 16059,

గమనిక:- వేలం వేసే తేదీ (08.11.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 29.10.2024
For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## వికారాబాద్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన తపస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగ్ బిల్లుల చెల్లింపు మరియు పెండింగ్ నాలుగు డీఏ లు చెల్లింపు, పీఆర్సి అమలు వంటి సమస్యలపై రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న నాలుగు దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు వికారాబాద్ మండల తాహసిల్దారు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం సమర్పించడం జరి గింది. మండల అధ్యక్షులు రాఘవేందర్ గుప్తా మాట్లా డుతూ ఐదు డీఏ లు పెండింగ్ లో ఉంటే రాష్ట్ర ప్రభు త్వం కేవలం ఒకటి మాత్రమే ప్రకటించడం చాలా అన్యా యం అని అన్నారు. వేతనాలపై ఆధారపడి జీవించే ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన డిఏల కోసం కూడా ఉద్యమాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి మిగతా పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని తెలంగాణ రాష్ట్రంలో రెండవ పియార్సి ని 50% ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న జిపిఎఫ్, సరెండర్ లీవ్ మెడికల్ బిల్లులను, మార్చి-24 నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు వారికి రావాల్సిన అన్ని రకాల బకాయిలు గ్రాట్యుటీ, కమ్యుటేషన్, సంపాదిత సెలవులను నగదు రూపంలో వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు కొత్తగడి అంజిరెడ్డి, తపస్ రాష్ట్ర బాధ్యులు జాక వెంకటేశం, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ కుమార్, సంగమేశ్వర్, హమ్మయ్య, మండల మహిళా కార్యదర్శి అనురాధ ఉపాధ్యాయులు బస్వరాజు, అంజిరెడ్డి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి కాంగ్రెస్ పెద్దపీట

## గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** చిలకలగూడలో ఆదివారం రోజు జరిగిన కాంగ్రెస్ సేవాదళ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , పలువురు మహిళా కార్యకర్తలు దాదాపు 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలనలోకి వచ్చాక మహిళలకు మరింత ప్రాధాన్యత పెరిగిందని మహిళల అభ్యున్నతికి పురోగతికి కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ రకాల సహాయ సహకారాలు అందిస్తూ మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని ఇందిరా మహిళా శక్తి స్కీం, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తూ వారి అభివృద్ధికి గౌరవానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జితేందర్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ రేణు కుమార్, రాష్ట్ర యువ నాయకుడు శ్రవణ్ కుమార్, సేవా దళ్ జనరల్ సెక్రెటరీ రామని, సికింద్రాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు ప్రదీప్ చంద్ర, కాంగ్రెస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఎన్జీవో లందరూ విధిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలి

## టిఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం న్యూస్):** స్టేట్ ఆడిట్ శాఖ అదే విధంగా పోలీస్ శాఖ మినిస్ట్రీయల్ ఉద్యోగులు ఫారెస్ట్ ఉద్యోగులు మెడికల్ డిపార్ట్మెంట్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యోగులందరూ టి ఎన్జీవోల్లో సభ్యత్వ నమోదు చేసుకుంటూనే ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఒక డి ఏ పట్ల అసంతృప్తిని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా ఎంప్లాయిస్ చేసి చైర్మన్ టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,,ప్రతి నెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలియజేస్తున్నాం సాధారణ బదిలీలు చేపట్టడం అదేవిధంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడం ఉద్యోగుల అసంతృప్తిని గమనించిన ముఖ్యమంత్రి, రాష్ట్ర జేఏసీ నేతలను చర్చలకు పిలిచి ప్రభుత్వ యొక్క ఆర్థిక స్థితిగతులను సమూలంగా వివరిస్తూ అందరికీ ఆర్థిక స్థితి గతులు మెరుగు పడగానే అన్ని డి ఏ లు ఇస్తామని తెలపడం పట్ల సంతోశం వ్యక్తం చేస్తున్నాం కానీ ఒక డిఎ తో మా ఉద్యోగులు సంతృప్తిగా లేరని అదేవిధంగా మార్చి నాటికి ఒకటి ఇస్తామనడం జనవరి నాటికి మల్లి ఒక డిఏ మాకు ఖాతాలోకి వస్తుంది మళ్ళీ నాలుగు డిఏలు పెండింగ్ ఉంటాయి పిఆర్సి పెండింగ్ లోనే ఉంటుంది. ఉద్యోగుల కంట్రీ భూషణ్ తో కూడిన ఎంప్లాయ్ హెల్త్ కార్డ్స్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వెంటనే ఇప్పించాలి మా ఉద్యోగులు జిపిఎఫ్ లోన్లు పిల్లల పెండ్లిల కోసం ఆరోగ్య అవసరాల కోసం పెట్టుకుంటే సమయానికి బిల్లులు రాక బిడ్డల పెండ్లిలు చేయలేక దావకండ్ల లో బిల్లులు చెల్లించలేక గంపెడు దుఃఖంతో ఉన్నారు అని మాకు రావాల్సిన బిల్లులు మాకు వెంటనే ఇప్పించాలి అని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాం కాంట్రి బ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అర్బన్ అధ్యక్షులు సర్దార్ ఆర్మీ దర్ సింగ్ రూరల్ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్ ఏవి రాజేశ్వరరావు రాధాకృష్ణారెడ్డి జియా నాలుగో తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు కోట రామస్వామి శంకర్ వివిధ డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# అత్యవసర వైద్యం...

# అందనంత దూరం

- మండలానికి అందుబాటులో లేని 108 వాహనం
- నియోజక వర్గ వ్యాప్తంగా ఒక వాహనమే దిక్కు
- అత్యవసర సమయాల్లో గాల్లో కలుస్తున్న ప్రాణాలు



**వెల్గటూర్,అక్టోబర్28:(నినాదం న్యూస్):** పేదల సంజీవనికి పెద్ద తిప్పలు వచ్చింది. అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలను కాపాడాలని ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ఎస్ రాజశేఖర్ రెడ్డి 108 వాహనాలను ప్రవేశపెట్టి, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, అత్యవసర వైద్య సేవల కోసం ఉపయోగించుకోవాలని 108 ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా మండల వాసులకు 108 సేవలు అందని ద్రాక్షగానే ఉంటున్నాయి. ధర్మపురి నియోజకవర్గంలోని కలిపి అన్ని మండలాలకు ఒకే ఒక్క 108 వాహనం అందుబాటులో ఉంటుంది. పైగా అందుబాటులో ఉన్న వాహనం కూడా తరచుగా రిపేర్లు అవుతూ మరమ్మతులకు పోవడం వలన ఉన్న కాస్త వాహనం కూడా ప్రజలకు సేవలందించలేక పోతుంది. ఐదు మండలాలకు ఒకే వాహనం అందుబాటులో ఉంటే వేల సంఖ్యలో ఉన్న ప్రజలకు సేవలు ఎలా అందిస్తుందని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలోని కోటిలింగాల పుణ్యక్షేత్రం ప్రముఖ పర్యాటక రంగంగా దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో మండల కేంద్రానికి 108 వాహనం లేకపోవడం శోచనీయం. నిత్యం వందల సంఖ్యలో కోటేశ్వరస్వామిని దర్శించుకోవ డానికి, గోదావరి లో బోటింగ్ సౌకర్యాన్ని ఆహ్లాదించడానికి సుదూర ప్రాంతాలనుండి నిత్యం అనేక కుటుంబాలు వస్తుంటాయి. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు ఆదుకునే అత్యవసర సేవలు అందనంత దూరంలో ఉన్నాయి. మండలంలో గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 108 సేవలకు ఫోన్ చేసినా కూడా రాలేని సందర్భాలు కోకొల్లలు. గత్యంతరం లేక క్షతగాత్రులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి పెద్ద ఆస్పత్రులకు వెళ్లేవారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలలో అత్యవసర సేవలు అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. గతంలో మండల కేంద్రంలో రాత్రి సమయంలో ఆగివున్న లారీని ఒక ద్విచక్ర వాహనదారుడు వెనుక నుండి ఢీ కొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానిక ప్రజలు 108 కి కాల్ చేస్తే, సదరు సిబ్బంది వాహనం అందుబాటులో లేదని ప్రైవేటు వాహనాన్ని ఆశ్రయించాలని గంటన్నర తర్వాత తిరిగి కాల్ చేస్తే చెప్పడం కొసమెరుపు. చేసేదేమీ లేక ప్రైవేటు వాహనంలో బాధితుడిని పట్టణ ఆసుపత్రికి తరలించారు. ఒకవేళ బాధితుడికి అత్యవసర సేవలు సరైన సమయంలో అందక.. ప్రాణాలు కోల్పోయి ఉంటే దానికి బాధ్యులెవరు? ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపి మండల కేంద్రంలో 108వాహనం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### వాహన సదుపాయం కల్పించాలి...

– బండమీది లచ్చయ్య : వెల్గటూర్



మండలంలో 108 వాహనం లేక అత్యవసర సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నాం. అవసరమైనప్పుడు ప్రైవేటు వాహనాలలో తీసుకు వెళ్లిన అందులో సరైన సౌకర్యాలు లేక పోవ డంతో ప్రాణ నష్టం సంభవిస్తుంది. సకాలంలో వైద్య సేవలు అందాలంటే, అత్యవసర ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండే 108 వాహనమే సరైన ప్రత్యామ్నాయం. ప్రజల అవసరాలను గుర్తించి మండలానికి ఒక 108 వాహనాన్ని అందు బాటులో ఉండేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని కోరుకుంటున్నాం.

# కెనడాలో తెలుగు విద్యార్థి ఘనత




**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ఏడు సంవత్సరాల క్రితం ఇంజనీరింగ్ లో గీతం యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన మానాప్రగడ సాయికృష్ణ సందీప్ చదువు మీద మమకారంతో ఇండియాలో ఎల్ అండ్ టి కంపనీలో మంచి ఉద్యోగాన్ని వదులుకుని కెనడాలో ఇంజనీరింగ్ విభాగంలో మాస్టర్స్‌లో వాటర్ లూ విశ్వవిద్యాలయ టాపర్‌గా నిలిచాడు.. మధ్యతరగతి కుటుంబానికి చెందిన మానాప్రగడ సాయికృష్ణ సందీప్ ఎవరిమీదా ఆధారపడకుండా కెనడాలో పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తూ ఇంజనీరింగ్ మాస్టర్స్ లో యూనివర్శిటీ టాపర్ గా నిలిచాడు .

# ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి: ఉగ్రవాది హతం



**శ్రీనగర్:** జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

## సెయిన్ ప్రధానితో రోడ్ షో - లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్త వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది.

సంపాదకీయం

## డిజిటల్ అరెస్టులు..
# పారాహుషార్..!

డిజిటల్ అరెస్ట్..ఇప్పుడీ భయం ప్రపంచాన్ని వణికిస్తోంది. కరోనాను మించి భూతంలా వెన్నాడుతోంది. అనేకులు మోసపోతున్నారు. బెదరించి..బ్లాక్ మెయిల్ చేయడం ద్వారా ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు. ఇలాంటి ఫేక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి. మోసం చేస్తున్నాడని గుర్తించి పోలీసులను అప్రమత్తం చేయాలి. ఓ రకంగగా ఇలాంటి కాల్స్ వస్తే తిరస్కరించడమే మేలు. డిజిటల్ అరెస్టల క్రమంలో భారత్ అప్రమత్తం అయ్యింది. బాధితులు హేతుబద్ధంగా ఆలోచించే వ్యవధి ఇవ్వరాదనే సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టు, తక్షణం స్పందించకపోతే చట్టపరమైన చర్యలు వంటి మాటలతో భయపెట్టాలని చూస్తున్నారు. దేశీయంగా ప్రభుత్వ ఏజెన్సీలు అధికారిక లావాదేవీలకు వాట్సప్ లేదా స్కైప్ వంటి వేదికలను ఉపయో గించవు. ఎవరైనా ఫోన్‌కాల్ లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించి.. మీ చట్టవ్యతిరేక కార్యకలాపాలపై దర్యాప్తు చేస్తున్నామని చెబితే బెంబేలు పడిపోకుండా అవతలి వ్యక్తులతో మాట్లాడి వారి గుర్తింపును ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. మోసగాళ్లు మిమ్మల్ని మభ్యపెట్టి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి తెస్తారు. ఇటువంటి సందర్భాల్లో మన భయం వారి పని సులువు చేస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. చట్టబద్ధమైన ఏజెన్సీలు ఏవీ తక్షణం డబ్బు పంపాలని ఒత్తిడి తీసుకురావు. సైబర్ నేరాలకు స్పందించే ముందు ఒక క్షణం ప్రశాంతంగా ఆలోచించాలి. తెలియని నంబర్లకు ఫోను ద్వారా, వీడియోకాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారం, ఆర్థికపరమైన వివరాలు ఇవ్వరాదు. పెరుగుతున్న సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే మరింత జాగ్రత్తగా, ఎప్పటికప్పుడు ఇటువంటి పరిణామాలు తెలుసుకొంటూ ఉండటం అవసరం. ఒక్కోసారి చట్టబద్ధమైన సంస్థల లోగోలు కూడా మోసగాళ్లు వాడుతుంటారు. లాటరీ తగిలిందనే సందేశాలు వచ్చినపుడు గుడ్డిగా నమ్మడం, దురాశకు పోవడం చేస్తే సులువుగా దోచేస్తారు. వైద్య చికిత్సల కోసమని, ఫేక్ ఛారిటీ అప్పీళ్లతో భావోద్వేగాలను బలహీనతగా వాడుకునే కుంభకోణాలు, చట్టబద్ధమైన హైరింగ్ పోర్టల్స్ లేదా సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఉపాధి పోస్టులు పెట్టి నిరుద్యోగులను మోసగించే వైనాలు కూడా ఉంటున్నాయి. వినియోగదారులకు సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం ఆసరాగా చేసుకొని వైరస్ గురించి హెచ్చరించడం ద్వారా రహస్యంగా కంప్యూటర్‌ను యాక్సెస్ చేసి సున్నితమైన వ్యక్తిగత సమాచారం అపహరిస్తారు. త్వరగా డబ్బు సంపాదించాలనే బలహీనతను ఆసరాగా చేసుకొని పెట్టుబడి కుంభకోణాలు, ఫేక్ ఆన్‌లైన్ స్టోర్లతో క్యాష్ ఆన్ డెలివరీ మోసాలు కూడా పెరుగుతున్నాయి. పొరపాటున మన ఖాతాకు పంపిన డబ్బు వెనక్కు ఇవ్వాలని కోరడం.. ఓటీపీలు అడగటం.. డ్రగ్స్ పార్శిళ్లు వచ్చాయనే బెదిరింపులు, తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వజూపటం వంటి ఎత్తుగడల్లో సైబర్ నేరగాళ్లు నైపుణ్యం సాధించారు. దేశంలో ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో డజనుకు పైగా సూచనలతో ప్రజలను అప్రమత్తం చేస్తూ సీఈఆర్‌టీ`ఐఎన్' కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం ఆఫ్ ఇండియా అత్యవసర పబ్లిక్ అడ్వయిజరీని జారీ చేసింది. భారత సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం 'మన్ కీ బాత్'లో సైబర్ నేరాల గురించి ప్రజలను హెచ్చరించారు. అసలు 'డిజిటల్ అరెస్టు' అన్నదే పెద్ద ఆన్‌లైన్ కుంభకోణమని సీఈఆర్‌టీ`ఐఎన్ తెలిపింది. నిజానికి వారు ప్రదర్శించే ఒత్తిడి వ్యూహాలకు లొంగరాదని సీఈఆర్‌టీ`ఐఎన్ తన అడ్వయిజరీలో ప్రజలను కోరింది.'డిజిటల్ అరెస్టు'ల పేరిట ఆన్‌లైన్‌లో జరుగుతున్న మోసాలను ప్రధాని మోదీ ఏకంగా మన్‌కీబాత్‌లో ప్రస్తావించి.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడంతో అందరి దృష్టి వీటిపై పడిరది. ఇటీవల వీటికి సంబంధించిన కీలక సమాచారాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ వెల్లడిరచింది. దేశంలో చోటుచేసుకొంటున్న డిజిటల్ అరెస్టులు, ట్రేడిరగ్, రొమాన్స్ స్కామ్‌లు, ఇన్వెస్ట్‌మెంట్ మోసాల్లో దాదాపు 46శాతం మూడు దేశాల నుంచే జరుగుతున్నట్లు గుర్తించారు. వాటిల్లో పొరుగున్న మయన్మార్, లావోస్, కంబోడియా కేంద్రంగా ఈ ముఠాలు రెచ్చిపోతున్నాయని వెల్లడిరచింది. ఇప్పటి వరకు మొత్తంగా బాధితులు దాదాపు రూ.1,776 కోట్లు నష్టపోయారని గణాంకాలు చెబుతున్నాయి. ఇలాంటిమోసపూరిత కాల్స్..బెదిరింపులపై ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలి. ప్రజలు ఒక్క క్షణం ఆలోచించి అడుగువేస్తే డిజిటల్ అరెస్టుల మోసం నుంచి రక్షణ పొందవచ్చు. నిజానికి డిజిటల్ మోసాలపై ఆందోళన చెందవద్దు. అప్రమత్తతతో ఉంటే చాలని గుర్తించాలి. నిజానికి మోసగాళ్లు ప్రజల వ్యక్తిగత వివరాలు సేకరించి, ఆ తర్వాత భయపెడతారు. మనకే ఆశ్చర్యం కలిగించేలా మీ సమాచారాన్ని సేకరిస్తారు. ఆ తర్వాత తమ ఆహార్యంతో ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నామనే భ్రమ కల్పిస్తారు.వారెంతగా మిమ్మల్ని భయపెడతారంటే.. మనకుకు ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వరు. ఇప్పటికిప్పుడు తాము చెప్పినట్లు చేయకపోతే అరెస్టు తప్పదని మానసిక ఒత్తిడి తెస్తారు. దీంతో కొందరు భయంతో కష్టార్జితం మొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారు. అందుకే అప్రమత్తంగగా ఉండాలి. ఒకవేళ నేరగాళ్ల నుంచి ఫోన్‌కాల్స్ వస్తే బెదిరిపోవద్దు. వీలైతే స్క్రీన్‌షాట్ తీసి, కాల్‌ను రికార్డు చేయాలి. డిజిటల్ అరెస్టు అనేది మన చట్టాల్లో లేదు. అది ముమ్మాటికీ మోసం, వంచన, అబద్ధం. ఇలాంటి పనులు చేస్తున్నవారు సమాజానికి శత్రువులు అనే గుర్తించాలి. కాల్ చేసిన వారి గురించి అస్సుల పట్టించుకోవద్దు. ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగవద్ద. సాధ్యమైనంత వరకు కాల్స్ కట్ చేయాలి. బెదరింపులకు పాల్పడే వారిని గుర్తించి ఫిర్యాదు చేయాలి. అంతేగాకుండా మన తోటివారితో చర్చించాలి.

## దేశవ్యాప్తంగా దీపావళి
# పండగ శోభ



### స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు
### ధన త్రయోదశికి ఆఫర్లు ప్రకటించి వ్యాపారులు

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా దీపావళి పండగ శోభ వచ్చేసింది. దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీ దేవిని ఆడ పడుచులు పూజిస్తారు. తమకు సిరి, సంపదలు కలుగజేయాలని కోరతారు. అన్నింటికి మంచి ధన త్రయోదశి రోజు బంగారం కొనాలన్న కోరిక ఉంది. ధన త్రయోదశికి వ్యాపారులు ఆఫర్లు ప్రకటించారు. పండగ సమయంలో బంగారం, వెండి కొనడం కామన్. పసిడి ప్రియులకు బంగారం లాంటి వార్త. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. తెలుగు రాష్ట్రాల్లోనే.దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం వెండి ధరలు ఎలా కొంచెం తగ్గాయి. అయితే పెరిగినప్పుడు వేలల్లో పెరగడం, తగ్గినపుడు మాతరం వందల్లో తగ్గడం మార్కెట్ పరిస్థితికి అద్దం పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం, ద్రవ్యోల్బణం, రూపాయితో డాలర్ మారకం విలువ ఆధారంగా బంగారం ధరలో మార్పు జరుగుతుంటుంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.73, 590గా ఉంది. విజయవాడ, విశాఖపట్టణం లో కూడా ఇదేవిధంగా ఉంది. 22 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. విజయవాడ విశాఖపట్టణంలో కూడా ఇదేవిధంగా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,590గా ఉంది. కోల్ కతాలో రూ.73,590గా ఉంది. ఢల్లీలో రూ.73,740గా ఉంది. చెన్నైలో రూ.73,590గా ఉంది. ముంబై, కోల్ కతా, చెన్నైలో మేలిమి బంగారం ధర రూ.80,280గా ఉంది. ఢల్లీలో కాస్త ఎక్కువగా ఉంది. రూ.80,430గా ఉంది. వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండిపై రూ.100 పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,06,900గా ఉంది. చెన్నై, కేరళ, విజయవాడ, విశాఖపట్టణంలో ఇలానే ఉంది. ముంబై, ఢల్లీ, కోల్ కతా, పుణెళిలో కిలో వెండి ధర రూ.97,900గా ఉంది. బెంగళూరులో కిలో వెండి ధర రూ. 96 వేల 900గా ఉంది. ఇకపోతే ధన త్రయోదశి 2024 వచ్చేసింది. హిందువులకు ముఖ్యమైన పర్వదినాల్లో ఒకటైన ఈ పండగ అక్టోబర్ 29న మంగళవారం జరగనుంది. పవిత్రమైన ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాదంతా శుభం జరుగుతుందని, ఆరోగ్యం, సిరి సంపదలు నిండుతాయని హిందువులు విశ్వసిస్తుంటారు. ప్రత్యేకమైన ఈ రోజున ధన్వంతరీ, లక్ష్మీ దేవి, వినాయకుడు, కుబేర దేవతలను పూజిస్తుంటారు. బంగారం, వెండి, రాగి వంటి విలువైన లోహాలు కొనుగోలు చేసి దేవుళ్లను పూజిస్తారు. ముఖ్యంగా బంగారం, వెండి లక్ష్మీదేవికి బాగా ప్రీతికరమైనవి కావడంతో వీటిని కొనుగోలు చేస్తారు. అయితే ధన త్రయోదశి సందర్భంగా బంగారం కొనే విషయంలో కష్టమర్లు అజాగ్రత్తగా ఉండకూడదు. బంగారం స్వచ్ఛతను క్షుణ్ణంగా తనిఖీ చేసుకున్నాకే కొనుగోలు చేయాలి. కొంతమంది వ్యాపారులు తక్కువ స్వచ్ఛత కలిగిన బంగారాన్ని విక్రయించడానికి ప్రయత్నించే అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఎలాంటి మోసాలకు తావివ్వకుండా మీకు మీరే స్వచ్ఛతను పరిశీలించు కోవడం చాలా ఉత్తమం. అందుకు సులభమైన ఐదు మార్గాలు ఉన్నాయి. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్ బంగారం నాణ్యత పరిశీలనలో అత్యంత విశ్వసనీయమైనది.

#### బంగారం స్వచ్ఛతను ఈ మార్క్

నిర్ధారిస్తుంది. హాల్‌మార్క్‌లో క్యారెట్లలో స్వచ్ఛత, స్వర్ణకారుడి గుర్తింపు వంటి సమాచారం ఉంటుంది.హాల్‌మార్క్ ఉన్న బంగారు ఆభరణాల ప్రతి ముక్కకు ఒక ప్రత్యేకమైన హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ఉంటుంది. గోల్డ్ ప్రామాణికతను నిర్ధారించడంలో ఈ నంబర్ సహాయపడుతుంది. బిస్ కేర్ యాప్‌ని ఉపయోగించి ఈ నంబర్‌ను ధ్రువీకరించుకోవచ్చు. ఆభరణాల స్వచ్ఛత, రిజిస్ట్రేషన్, హాల్‌మార్కింగ్ సెంటర్ వంటి సమాచారాన్ని మీరే స్వయంగా తెలుసుకోవచ్చు. బంగారం కొనాలనుకునే వారు యాప్ స్టోర్‌లో బీఐఎస్ కేర్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా హెచ్‌యూఐడీని గుర్తించవచ్చు. తద్వారా మీరు కొంటున్న బంగారం నిజమైనదా కాదా అని మీరే నిర్ధారించుకోవచ్చు. ఇందులో స్వర్ణకారుడి వివరాలతో పాటు హాల్‌మార్కింగ్ సెంటర్‌కు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. బంగారు ఆభరణాలు వివిధ రకాల స్వచ్ఛత స్థాయిలలో ఉంటాయి. నాణ్యతను తరచుగా క్యారెట్‌లలో కొలుస్తారు. సాధారణంగా ధన త్రయోదశి సమయంలో 22 క్యారట్ల బంగారాన్ని ఎక్కువగా కొంటుంటారు. అయితే 24 క్యారెట్ల బంగారం ఎక్కువ నాణ్యత కలిగివుంటుంది. బంగారం నాణ్యతను అక్కడికక్కడే వేగంగా గుర్తించేందుకు అయస్కాంతాన్ని ఉపయోగించవచ్చు. నిజమైన బంగారం అయస్కాంతానికి అతుక్కోదు. ఒకవేళ అతుక్కున్నా అటు ఇటు కదలాడినా అది స్వచ్ఛమైనది కాదని అనుమానించవచ్చు. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే బంగారు బరువు, క్యారెట్, హాల్‌మార్క్ ధృవీకరణతో కూడిన పూర్తి బిల్లును నగల వ్యాపారి నుంచి తీసుకోవాలి. భవిష్యత్తులో అమ్మకాలు లేదా విక్రయాల విషయంలో ఈ బిల్లు ఉపయోగపడుతుంది.

# భారత అంతర్జాల రారాజు గూగుల్ !

**(29 అక్టోబర్ 2024 : ''అంతర్జాతీయ అంతర్జాల దినం'' సందర్భంగా)**

నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ ఏఐ-ఎంఎల్ యుగం వరకు మానవ పరిణామక్రమంలో ఊహకందని మార్పులు ఉప్పెన వలె విశ్వ మానవాళిని చుట్టేస్తూ, జీవనశైలిలో అద్వితీయ మార్పులకు నాంది పలుకుతున్నది. భూమి కుగ్రామమైంది. దేశ సరిహద్దులు వెలవెలబోతున్నాయి. దూరాలు దగ్గరైపోయాయి. క్షణాల్లో ప్రపంచంలో ఏమూలలో ఉన్న వ్యక్తితో అయినా వీడియో కాల్ చేసి ముచ్చట్లలో మునిగి పోయే రోజులు వచ్చాయి. స్మార్ట్‌ఫోన్‌లో విశ్వం ఇమిడి పోయింది. అర చేతిలో వైకుంఠం వెలసింది. స్మార్ట్ చరవాణి మానవ దేహంలో అంర్భాగమైంది. యూట్యూబ్, యూపిఐ చెల్లింపులు, ఆన్‌లైన్ వ్యాపారాలు, ఫేస్‌బుక్కుల చిత్రాలు, ట్విట్టర్ కూతలు, మెసెంజర్ మాయలు, గూగుల్ విషయ మతలబులు, ఇస్టాగ్రామ్ ఇకమతులు, వాట్స్‌అప్ వయ్యారాలు, ఏఐ-ఎంఎల్ అద్భుత మర మనుషులు లాంటి సామాజిక మాధ్యమాల్లో తలదూర్చకుండా పొద్దు గడవడం లేదు. సెల్‌ఫోన్ చేతుల్లో లేకపోతే మనసు మనసులో ఉండడం లేదు. సంటోడికి ముద్ద దిగాలంటే స్మార్ట్‌ఫోన్ లేదా టీవీలో వీడియో చూపాల్సిందే. ఈ అత్యద్భుత అసాధ్యాలను సుసాధ్యం చేయడానికి మానవుడు కనిపెట్టిన అపూర్వ ''ఇంటర్‌నెట్ లేదా అంతర్జాలం'' అనేదే ఏకైక ఎలక్ట్రానిక్ సాధనంగా ప్రపంచం ముందు నిలిచింది.

**అర్ధ శతాబ్దపు అద్భుత అంతర్జాల సేవలు:**

అంతర్జాల వల భూమిని చుట్టి 850 కోట్ల విశ్వ మానవాళిని ఒకే వలలో కూర్చి ఏకం చేస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా కంప్యూటర్ వ్యవస్థలను రిమోట్ కంట్రోల్ ద్వారా అనుసంధానం చేస్తూ సమాచార వితరణ చేయడమనే బాధ్యతలను ''అంతర్జాలం'' సునాయాసంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నది. నేటి 'డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ లేదా వరల్డ్ వైడ్ వెబ్'ను 1989లో 'టిమ్ బెర్నర్స్ - లీ' ద్వయం కనుగొన్నారు. ఇది 1991 నుంచి ప్రజల వినియోగానికి అందుబాటులోకి వచ్చింది. వరల్డ్ వైడ్ వెబ్, ఇంటర్నెట్ ప్రక్రియలు గత ఐదు దశాబ్దాలుగా పల్లెల నుంచి పట్నాల వరకు తమ ఉనికితో మానవాళికి ఊపిరిగా నిలుస్తున్నాయి. మానవ జీవితాల్లో పెనుమార్పులకు నాంది పలికాయి. 29 అక్టోబర్ 1969న కాలిఫోర్నియా యూనివర్సిటీలో 'చార్లీ క్లైన్ - లియొనార్డ్ క్లీన్‌రాఖ్'ల చొరవతో తొలి సారి 'ఎల్ఓ' అనే లాగిన్ పదాన్ని ఎలక్ట్రానిక్ మెసేజ్ ద్వారా విజయవంతంగా పంపించడంతో ఆ అద్భుత ఘట్టానికి పట్టాభిషేకం చేస్తూ ప్రపంచ మానవాళి ప్రతి ఏట 29 అక్టోబర్ రోజున ''ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ డే లేదా అంతర్జాతీయ అంతర్జాల దినం'' పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రారంభంలో 'ఇంటర్నెట్'ను 'ఆర్పనెట్'గా పిలిచే వారు. నేడు ఇంటర్నెట్ వేదికగా వాయువేగాన్ని అధిగమించి క్షణాల్లో 'ఇన్ఫర్‌మేషన్ సూపర్ హైవే' రూపంలో సమాచారాన్ని వితరణ చేయడం సర్వసాధారణం అయ్యింది. ఇంటర్నెట్‌లో 'సర్ఫింగ్' అనే పదాన్ని 1992లో 'జీన్ ఆర్మర్ పోల్లీ లేదా నెట్ మమ్' ప్రవేశ పెట్టారు. 2004లో 'మార్క్ జుకెర్‌బర్గ్' ఫేస్‌బుక్‌ను కనిపెట్టాడు. 1971లో తొలిసారి 'రే టాంలిన్సన్' ద్వారా ఈ-మేయిల్ పంపడం జరిగింది. 1990లో మైక్రోసాఫ్ట్ విండోస్, 1994లో యాహూ, 1995లో ఇంటర్నెట్ ఎక్స్‌ఫ్లోరర్, 1998లో గూగుల్, 2006లో ట్విట్టర్, 2005లో యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాల ఉప్పెనలు వచ్చి మానవాళిని సమాచార సముద్రంలో ముంచేస్తున్నాయి.

**కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్:**

ప్రస్తుతం గూగుల్‌ను 'కింగ్ ఆఫ్ ఆల్ ఇంటర్నెట్స్' అని పిలుస్తున్నాం. గూగుల్ అనగా 'గ్లోబల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఓరియంటెడ్ గ్రూప్ లాంగ్వేజ్ ఆఫ్ ఎర్థ్' అని అర్థం చేసుకోవాలి. నేడు ప్రతి ఇంట, వ్యక్తి వెంట, కార్యాలయాల్లో కూడా స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్‌లు, ఐప్యాడ్స్, ల్యాబ్‌లాప్‌లు, కంప్యూటర్లు, కెమెరాలు, టీవీలు లాంటి పలు ఎలక్ట్రానిక్ ఉపకరణాలు 'వైఫై' సహాయంతో ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నాయి. నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక బిలియన్‌కు పైగా వెబ్‌సైట్లు వాడుకలో ఉన్నాయి. నేడు విశ్వవ్యాప్తంగా 50 మిలియన్ హార్స్ పవర్లకు పైగా విద్యుత్తు వినియోగించుతున్నది. నేడు ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఐదు బిలియన్ల (60 శాతం జనాభాకు పైగా) ఇంటర్నెట్ వినియోగదారులు, 4 బిలియన్లకు పైగా చరవాణి వాడకందారులు, ప్రతి రోజు ఒక మిలియన్ల ప్రజలు ఇంటర్నెట్‌కు నూతన వినియోగదారులుగా చేరుతున్నారు. ప్రపంచ జనాభా సగటున 2 గంటల 16 నిమిషాలు ఇంటర్నెట్‌ను వాడుతున్నారు. అత్యధిక జనం వాడుతున్న సామాజిక మాధ్యమాల్లో గూగుల్, యూట్యూబ్, ఫేస్‌బుక్‌లు ముందు వరుసలో ఉన్నాయి.

**ఇంటర్నెట్ వరమా, శాపమా !**

నేడు అంతర్జాలం పుణ్యాన ఈ-మెయిల్స్, పరిశోధనలు, డౌన్‌లోడ్ ఫైల్స్, ఆన్‌లైన్ చర్చలు, ఈ-విద్య, వీడియో గేమ్స్, స్నేహితుల ముచ్చట్లు, ప్రింట్ మీడియా, సామాజిక మాధ్యమాలు, విజ్ఞాన వినిమయాలు, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, ఆర్థిక లావాదేవీలు, ఓటిటి వేదికలు, సినిమాలు, ఫైల్ ట్రాన్స్‌ఫర్లు, వర్చువల్ మీటింగ్స్, ఈ-లైబ్రరీలు, బ్యాంకింగ్ సేవలు, రవాణా రంగాలు లాంటి అసంఖ్యాక రంగాలు ఇంటర్నెట్‌ను విస్తృతంగా వినియోగిస్తున్నాయి. మానవాళికి వరంగా మారిన ఇంటర్నెట్ నేడు కొందరికి శాపంగా కూడా మారుతున్నది. ఈ సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రబుద్ధులు రోజు రోజుకు పెరుగుతున్నారు. పోర్న్‌సైట్లు, సైబర్ నేరాలు, పిల్లలు ఇంటర్నెట్ దురలవాటుగా మారడం, గంటల తరబడి నెట్ వాడడంతో అనారోగ్యాల పాలు కావడం, దుర్వినియోగాలు పెరగడం, స్థూలకాయ రుగ్మతలు, ఒత్తిడి పెరగడం, ఓపిక తగ్గడం, నిద్రలేమా సమస్యలు, పనిలో ఏకాగ్రత కొరవడడం, ఆన్‌లైన్‌లో అనవసర వస్తువులు సహితం కొనడం, ఆన్‌లైన్ మోసాలు, ఒంటరితనంతో మానసిక రోజులుగా మారడం లాంటి ప్రతికూల ప్రభావాల విషవలలో ఇంటర్నెట్ యూజర్స్ పడిపోవడం చూస్తున్నాం.

అంతర్జాలాన్ని సదాలోచనలతో సురక్షితంగా వాడుకుంటూ, దుష్ప్రభావాలకు దూరం/అతి జాగ్రత్తగా ఉంటూ, అభివృద్ధికి ఊతం ఇచ్చే విధంగా వాడుకుందాం. ఆరోగ్యకర వైసుదైక సమైక్య కుటుంబాన్ని నిర్మించుకుందాం. ఆత్మ సౌందర్యం పెరిగే విధంగా అంతర్జాలాన్ని వినియోగించుకుందాం. 'ఇంటర్నెట్ ఈజ్ ఫర్ బెట్టర్‌మెంట్' అనే నినాదాన్ని నిజం చేసి చూపుదాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

### ప్రధాన పార్టీల మధ్య మాటల తూటాలు
### జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందనే ఉత్కంఠ

# తెలంగాణలో రాజకీయ కలకలం



**హైదరాబాద్, నినాదం:**

జన్వాడ ఫామ్ హౌస్ పార్టీపై రాజకీయ పోరాటం లేదా గందరగోళం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఫామ్ హౌస్‌లో రేవ్ పార్టీ జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తుంటే.. సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. అటు.. ఫ్యామిలీ పార్టీని రేవ్ పార్టీగా ప్రచారం చేస్తున్నారంటూ కాంగ్రెస్, బీజేపీలపై బీఆర్ఎస్ భగ్గుమంది. ఇంతకీ.. జన్వాడ ఫామ్‌హౌస్‌లో జరిగింది ఫ్యామిలీ పార్టీనా?.. రేవ్ పార్టీనా?.. అసలు.. మొత్తం ఎపిసోడ్‌పై పోలీసు ఎంక్వైరీలో ఏం తేలబోతోందన్న చర్చ సాగుతోంది. గతకొంతకాలంగా సైలెంట్‌గగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే.. గత రెండు, మూడు రోజులుగా దీపావళి పండుగ వేళ పొలిటికల్ బాంబులు పేలతాయన్న మంత్రి పొంగులేటి కామెంట్స్ కాక రేపుతున్నాయి. అధికార, విపక్షాల మధ్య పొలిటికల్ బాంబులు టార్గెట్‌గా మాటల యుద్ధాలు నడుస్తున్నాయి. సరిగ్గా ఇలాంటి సమయంలోనే సడెన్‌గా జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెరపైకి రావడం తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేగింది. దాంతో.. బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నాయకులు విరుచుకుపడ్డారు. డ్రగ్స్ కల్చర్‌కు వ్యతిరేకమని చెప్పిన బీఆర్ఎస్ నేతలు.. ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారంపై సమాధానం చెప్పాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ప్లాన్ ప్రకారం ఫామ్ హౌస్ పార్టీని కాంగ్రెస్ నేతలు వివాదాస్పదంగా మార్చారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ ఎపిసోడ్ మొత్తంలో పోలీసుల తీరు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఇక.. ఫామ్ హౌస్ పార్టీ అంశంలో రాజకీయాలకు అతీతంగా చట్టప్రకారం వ్యవహరించాలని కేంద్రమంత్రి, బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాలనతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు కక్ష సాధింపు చర్యలు దిగడం కాదని నిజాన్ని నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు.జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంలో సీరియస్‌గా ఎంక్వైరీ జరగాలని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫామ్ హౌస్‌లో ఏం జరిగిందో తేలాలంటే ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే.. ఫామ్ హౌస్ విషయంలో కాంగ్రెస్, బీజేపీ నేతల తీరును బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండిరచారు. కొత్తగా ఇళ్లు కట్టుకుని ఫ్యామిలీ పార్టీ చేసుకుంటే.. రేవ్ పార్టీ అని ప్రచారం చేస్తారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చెప్తోన్న పొలిటికల్ బాంబులు ఇవేనా?.. అని ప్రశ్నించారు.మొత్తంగా.. జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. రేవ్ పార్టీ అని కాంగ్రెస్.. కాదు.. ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్.. మధ్యలో సీసీ ఫుటేజ్ రిలీజ్ చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో.. అసలు.. ఫామ్‌హౌస్ పార్టీపై పోలీసులు ఏం తేలుస్తారో చూడాలి. మొత్తంగా దీపావళి ముందు పటాకులు పేలుతున్నాయి. మాటల తూటాలు పేలుతున్నాయి.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**- టిపిఎస్‌లతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై సమీక్ష**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (నినాదం న్యూస్)**
ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై సోమవారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన జరగాలని టిపిఎస్‌లు వారి పరిధి లోని వార్డు అధికారులకు ఆయా వార్డుల వారిగా విభజన చేసి దరఖాస్తులను అందజేసి రోజు వారీ దరఖాస్తుల పరిశీలన లక్ష్యాలను చేరుకునేలా చూడాలని కమిషనర్ టిపిఎస్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, ఎస్ ఈలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, హెచ్ఓ రమేష్, బయలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్చార్జి సిపి రవీంద్ర, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**- ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాష బోయిన భాస్కర్ రావు**



**కోదాడ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్)**
సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కారం చేసేందుకు నిరంతరం కృషి చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు ఎర్రవరం గ్రామ మాజీ సర్పంచ్ భాషబోయిన భాస్కరరావు అన్నారు. కోదాడ రూరల్ పరిధిలో జర్నలిస్టులుగా విధులు నిర్వర్తిస్తున్న ముదిరాజ్ కులానికి చెందిన మన తెలంగాణ రూరల్ జర్నలిస్టు నాయన మల్లయ్య, ఎలక్ట్రాన్ మీడియా హెచ్ఎంటీవీలో పనిచేస్తున్న వెన్న పోయిన పూర్ణచంద్ర రావును సోమవారం ముదిరాజ్ సంఘం కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారు చేస్తున్న సేవలకు గాను మెమొంటోను అందజేశారు. కోదాడ పట్టణంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ భాస్కర్ రావు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పై పోరాటంతో పాటు, ముదిరాజుల సంఘం కుల అభివృద్ధికి సైతం కృషి చేయాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలలో తొగర్రాయి, ఎర్రవరం, కూచిపూడి గ్రామాలు ఆర్థికంగా నష్టపోయాయి. ఈ క్రమంలో జర్నలిస్టులుగా వీరు చేసిన కృషి మరువలేనిదని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మునగాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ హిందీ పండిట్ అన్నపూర్ణ,, ముదిరాజ్ సంఘ పెద్దలు సారగండ్ల సత్తయ్య , మూసి మట్టయ్య, అల్లి వీరబాబు, చిలకల రమేష్, కన్నబోయిన సింగరయ్య ,గుండ్లపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసి.. ఆత్మహత్యగా చిత్రీకరణ

**అమరావతి, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
భార్యను కడతేర్చిన భర్త ఆత్మహత్యగా చిత్రీకరణ ఘటన మచిలీపట్నంలో చోటుచేసుకుంది. భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కట్టుకథ సృష్టించాడు. మచిలీపట్నం వలంద పాలెం, సాంఘిక సంక్షేమ హాస్టల్ సమీపంలో ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్న పేరం మల్లేశ్వరరావు భార్య శిరీషను దారుణంగా హత్య చేసి ఉరి వేసుకుని చనిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశాడని తెలుస్తుంది. ఘటనా స్థలిలోని బంధువులను విచారించగా గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య వివాదం నడుస్తుందని, నాలుగు రోజుల క్రితం వేరే ప్రాంతంలో ఉండే వ్యక్తి ఇక్కడకు వచ్చాడని అతని సహకారంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సీసీ కెమెరాలతోనే నేరాలకు అడ్డుకట్ట

**- కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**కాటారం అక్టోబర్ 28 నినాదం న్యూస్**
కాటారం మండల కేంద్రంలోని దుకాణాల అసోసియేషన్, వర్తక సంఘం, తదితర దుకాణాల వారితో ఎస్సై సమావేశమయ్యారు. నేరాలను అడ్డుకట్ట వేయడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకంగా ఉంటుందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ అన్నారు. అతి త్వరలో 60 సీసీ కెమెరాలను కాటారం మండల కేంద్రంలోని అనువైన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు గాను అందరు సహకరించాలని ఎస్సై పేర్కొన్నారు. ఏదైనా నేరాలు గానీ, ప్రమాదాలు గానీ జరిగినప్పుడు సీసీ కెమెరాలు ద్వారా కనుక్కొని కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు వీలుంటుందని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, నిషేధిత వ్యాపారాలు, అనుమానస్పద వ్యక్తులు ఇలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. దీంతో గ్రామాల్లో నేరాల నియంత్రణ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాటు వివిధ వ్యాపార దుకాణాల యజమానులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో

# మంత్రి లోకేశ్ బిజీబిజీ

- **టెస్లా సీఎఫ్ఓతో భేటీ..**

**పెట్టుబడులపై సుదీర్ఘ చర్చ**



**అమరావతి, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
పెట్టుబడల ఆకర్షణే లక్ష్యంగా అమెరికాలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పర్యటన సాగుతోంది. అమెరికాలోని ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో మంత్రి బిజీబిజీగా గడుపుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులపై వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలతో నిమగ్నమయ్యారు లోకేష్. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావాలన్న లక్ష్యంతో లోకేష్ టూర్ కొనసాగుతోంది. టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించిన లోకేష్.. టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారు. ఈవీ రంగానికి అనంతపురం అనుకూలమైన ప్రదేశం పెట్టుబడులు పెట్టండి అంటూ టెస్లా కంపెనీని కోరారు. స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించాలని కోరారు. అలయెన్స్ టెక్సాస్ తరహా ప్రాజెక్టులకు ఏపీ తీరప్రాంతం అనుకూలమని చెప్పారు. దీనిపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజా సానుకూలంగా స్పందించారు. అలాగే రాస్ పెరోట్ జూనియర్‌తో ఏపీ మంత్రి భేటీ అయ్యారు. ఆపై డల్లాస్‌లో పెరోట్ గ్రూప్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్‌తోనూ మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. కాగా.. టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం లోకేష్ ఆస్టిన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో మంత్రికి గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేషల్ మీడియాతో మాట్లాడిన ఆయన.. టెస్లా కంపెనీని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చే కృషి కొనసాగుతుందని, ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు. ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానం వల్ల ఏపీకి రావడానికి అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయని లోకేష్ వెల్లడిరచారు.

# అవినీతి సొమ్ము పంచుకోవడంలో అన్నచెల్లెల మధ్య విభేదాలు

- **ఇందులో సీఎం చంద్రబాబుకు ఏంటీ సంబంధం**
- **టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు**



**గుంటూరు, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
అవినీతి సొమ్మును పంచుకోవటంలో అన్నా చెల్లెలు మధ్య వచ్చిన విభేదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏం సంభందమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ నేరస్తుడు చార్లెస్ శోభరాజ్‌కు ఏ మాత్రం తీసిపోని జగన్ రెడ్డి, విజయసాయిరెడ్డి నేరమయ జీవితం ముగింపు కూడా అలానే ఉండబోతుందన్నారు. లక్షల కోట్ల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టినందుకే 16 నెలలు జైల్లో జంటగా చిప్పకూడు తిన్న సంగతి జగన్ రెడ్డి, సాయిరెడ్డి మర్చిపోకూడదని కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. కాగా ఆస్తుల మీద ప్రేమతో రక్త సంబంధాన్ని, అనుబంధాలను మరిచిపోయారని తన సోదరుడు వైఎస్ జగన్‌పై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. నాలుగు గోడల మధ్య కూర్చొని పరిష్కరించుకోవాల్సిన కుటుంబ విషయాలను రోడ్డు మీదకు తీసుకు వచ్చారని ఆగ్రహించారు. అది చాలదన్నట్లుగా ఇప్పుడు కోర్టు వరకూ తీసుకువెళ్లారని విమర్శించారు. ఆస్తులు ఇచ్చేది లేదంటూ లేఖ రాయడంతోపాటు, తల్లిపైనా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్టీ)లో జగన్ పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన సోదరి షర్మిల గురువారం విజయవాడలో మీడియాతో మాట్లాడారు. 'కుటుంబ కలహాలు మామూలే' అని జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "కుటుంబాల్లో గొడవలు సాధారణమే అని జగన్ చెబుతున్నారు. కుటుంబ కలహాలు సామాన్యమేనంటూ తల్లిని, చెల్లిని కోర్టుకెందుకు ఈడ్చారు. ఇది సామాన్యమైన విషయం కాదు జగన్ సార్" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తన అన్న జగన్మోహన్‌రెడ్డిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మళ్లీ విరుచుకుపడ్డారు. స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషనాగుగా ఆయన్ను అభివర్ణించారు. తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలిపారని.. జగన్ మళ్లీ సీఎం కాకూడదని ఆమె కంకణం కట్టుకున్నారని ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం చేసిన వ్యాఖ్యలపై ఆమె 'ఎక్స్'లో మండిపడ్డారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి చంద్రబాబే కారణమైతే.. ఐదేళ్లు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గాడిదలు కాశారా అని ఆయన్ను నిలదీశారు. 'జగన్ ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదు? దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయటపెట్టలేదు? దోషులను ఎందుకు శిక్షించలేదు? అనుమానం ఉండి.. ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వేయలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా' అని ధ్వజమెత్తారు. రాజశేఖర్‌రెడ్డి మరణానికి కాంగ్రెస్ ముమ్మాటికీ కారణం కాదన్నారు. కాంగ్రెసను ఆయన రెండు సార్లు అధికారంలోకి తీసుకొచ్చారని.. బంగారు బాతును ఎవరూ చంపుకోరని.. సొంత కళ్లను ఎవరూ పొడుచుకోరని స్పష్టం చేశారు. వైఎస్ మరణం తర్వాత చార్జిషీటులో ఆయన పేరు చేర్పించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. 'కేసుల నుంచి బయటపడేందుకు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి (సీనియర్ న్యాయవాది)తో కలసి ఈ కుట్ర చేయలేదా? కుట్ర చేయకపోతే జగన్ సీఎం అయిన వెంటనే అదనపు అడ్వకేట్ జనరల్ పదవి ఆయనకు ఎందుకిచ్చారు' అని దుయ్యబట్టారు. జగన్‌కు ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని అన్నారు. 'ఇప్పటికీ అద్దంలో చూసుకున్నా.. బాబే కనిపిస్తున్నట్లుంది' అని ఎద్దేవాచేశారు.

# వైసీపీ హయాంలో భారీ స్కాం

**- జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్**



**విశాఖ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :**
వైసీపీ హాయంలో ఎక్సైజ్ శాఖలో కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి ఎక్సైజ్ డిపార్టుమెంట్‌నే లేపేసారని, ఆ డిపార్ట్‌మెంట్ లేకుండా చేసిన వ్యక్తి జగన్ అని జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. మద్యంలో వైసీపీ నేతలు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తే... మిథున్ రెడ్డి అండ్ కో బాగోతాలు బయట పడతాయన్నారు. లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి, కసిరెడ్డి పాత్ర ఉందన్నారు. మద్యం షాపులో కూడా వైసీపీ నేతలు భారీగా దోచుకున్నారని, ఔట్ సోర్స్ విభాగం ఏర్పాటు చేసి కొట్ల రూపాయలు కొల్లగట్టారని ధ్వజమెత్తారు. రాజ్ కసిరెడ్డి అనే బీనామీని విచారణ చేస్తే కొన్ని కోట్ల రూపాయల సొమ్ము బయట పడుతుందన్నారు. ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతి అక్రమాలపై మంత్రి కొల్లు రవీంద్రకు ఫిర్యాదు చేస్తానన్నారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్నవారు ఒక్కరు కూడా ఆ పార్టీలో లేరని, జగన్‌ను నమ్ముకుని ఉన్న వాళ్ళ రోడ్డు పడ్డారని.. అందుకు తానే ఉదాహరణ అని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. జగన్ మాటల్లో గుడ్ అనే పదం లేదని, మద్యపానం నిషేధం అమలు చేయలేదని.. పోలవరం కట్టలేదని.. ఇచ్చిన హామీలు అమలు చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలోనే వ్యతిరేకత వచ్చిందా..జగన్ అంటూ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం పాలన అద్భుతంగా ఉందని.. బుద్ధి ఉండే మాట్లాడుతున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ది ప్లాస్టిక్ నవ్వు అని... అన్న జగన్‌పై వైఎస్ షర్మిల చెప్పినవన్నీ నిజాలే అన్నారు. జగన్ చెప్పినట్లే ఎంపీ విజయసాయి రెడ్డి, ఎస్‌వి సుబ్బ రెడ్డి మాట్లాడుతున్నారని, వైసీపీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ఎంతోమంది... వైసీపీని వీడడానికి రెడీగా ఉన్నారని, ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గేట్లు ఎత్తేస్తే.. వైసీపీలో జగన్ తప్ప అందరూ వచ్చేస్తారని అన్నారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డి ఒక దుర్మార్గుడని.. ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించార్నే. ప్రసాద్ రెడ్డి విషయంలో చట్టం తన పని చేసుకుంటుందని జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు.

# బిజెపీ భిన్నమైన పార్టీ

**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి**



**విజయవాడ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
బీజేపీ పార్టీ అన్ని రాజకీయ పార్టీలకంటే భిన్నమైనదని, ప్రతి ఆరు నెలలకొకసారి కొత్త సభ్యులను చేర్చుకోవటంతో పాటు బూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులను ప్రజా స్వామ్యం పద్ధతి ద్వారా ఎన్నుకుని ముందుకి వెళ్తున్నామని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం, విజయవాడలో ఆమె మీడియాతో మాట్లా డుతూ.. ప్రధాని మోదీతో సహా అందరూ వారి సభ్యత్వాన్ని పునరు ద్ధరించుకోవటం జరుగుతుందన్నారు. 2014 లో ఆరు నెలల పాటు సభ్యత్వాన్ని నమోదు చేసామని, ఆన్‌లైన్ ద్వారా మొదటి సారి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పా రు. గతంలో 11కోట్ల సభ్యత్వాన్ని ఆరునెలలో చేసామని, ఇప్పుడు 45 రోజుల్లో 22 లక్షల సభ్యత్వాన్ని నమోదు చేసామని పురందేశ్వరి తెలిపారు. భవిష్యత్‌లో బీజేపీ ఒక బలమైన రాజకీయ పార్టీగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్క కార్యకర్త పని చేస్తున్నందుకు ఆమె ధన్య వాదాలు తెలిపారు. జాతీయ స్థాయిలో పరిపాలనా దక్షత కనభరీ చారో దేశాన్ని అగ్ర గామిగా నిలబెట్టిన ఘనత ప్రధాని మోదీదేనని కొనియాడారు. ఏపీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం సహాయ సహకారాలు అందిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తాజాగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్ర రాజధాని అమరావతి కనెక్టివిటీ కొరకు రైల్వే నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**పినపాక, అక్టోబర్ 28, నినాదం న్యూస్**
పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడు కలు సోమవారం ఘనంగా జరిగాయి. పొంగు లేటి జన్మదినాన్ని పురష్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సీతంపేట చింతల బయ్యారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్‌లో పొంగు లేటి 59వ జన్మదినం సందర్భంగా 59 కిలోల భారీ కేకును కట్ చేసి బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకు న్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ప్రజా కర్షణ, బలమున్న జన నేత అని, ఆయన సారధ్యంలో రాష్ట్రం లోని ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండాలని, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామ నాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, తోలెం కళ్యాణి, గీద సాయి బాబు, కే లింగారెడ్డి, ఆరె నవీన్, బండారు సాంబ శివరావు, ఎన్. శ్రీను, ఉడుముల రవీం దర్ రెడ్డి, కొరసా కృష్ణంరాజు, పి. మల్లయ్య కొండేరు పుల్లయ్య, తోలెం అర్జున్, యాలం బుచ్చి బాబు, గంగిరెడ్డి సతీష్ రెడ్డి, స్థానికమ్ము శ్రీనివాసరెడ్డి , కొండేరు సందీప్, పడిగా బద్రి, చీమల రమేష్ పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ హుందాగా బతికారు

**- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి**



**అమరావతి, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
వైఎస్సార్ కుటుంబంలో ఆస్తి పంచాయితీ కొనసాగుతోంది. మాజీ సీఎం వైఎస్ జగన్, ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఆస్తుల పంపకాలకు సంబంధించి ఒకరిపై ఒకరు లేఖాస్త్రాలు సంధిస్తూ విమర్శలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆస్తుల పంచాయతీపై మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 40 ఏళ్ళ రాజకీయాల్లో ఎంతో హుందాగా వ్యవహరించారని.. ఇప్పుడు షర్మిల, జగన్ వైఎస్ రాజశేఖరరెడ్డిని బజారుకీడుస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు.

# రాజకీయాల్లో హత్య ఉండవు.. ఆత్మహత్యలే ఉంటాయి

**- ఇందుకు జగన్ జీవితమే ఉదాహరణ**
**- తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు**



**అమరావతి, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
రాజకీయాల్లో హత్యలు ఉండవని.. ఆత్మహత్యలే ఉంటాయనడానికి జగన్మోహన్ రెడ్డి రాజకీయ జీవితమే తాజా ఉదాహరణ అని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్‌సీఎల్‌టీలో తల్లిపై, చెల్లిపై కేసులేయడం ద్వారా జగన్ పూర్తిగా పాతాళానికి కూరుకుపోయారన్నారు. అందులో నుంచి అతన్ని బయటకు తీయడం దేవుడెరుగు, జగన్ చేయి పట్టుకున్నోళ్లంతా పాతాళంలోకే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది ఆస్తుల వివాదం కాదని.. ఇది రాజకీయ ఆత్మహత్యే అని.. చివరికి జగన్ తన సొంత తల్లిని, చెల్లిని కూడా మోసం చేశారంటూ మండిపడ్డారు. వాళ్ల కుటుంబ తగాదాలు వాళ్లే రోడ్డుకీడ్చుకుని ఆ బురద మీడియాపైకి నెట్టడం హాస్యాస్పదమన్నారు. షర్మిలకిచ్చిన రూ.200 కోట్లు జగన్‌కు ఎక్కడివని ప్రశ్నించారు. 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చానని జగన్ పేర్కొన్నా ఇప్పటికీ ఐటీ, ఈడీ ఎందుకు స్పందించడంలేదని అడిగారు. గత నాలుగైదు రోజులుగా పుంఖానుపుంఖాలుగా జగన్ అక్రమాస్తుల రగడ మీడియాలోనే కాదు, పబ్లిక్‌గా జరుగుతుంటే ప్రభుత్వాలు, న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల్లో కదలికలేవి అని నిలదీశారు. క్విడ్ ప్రో కో 1.0, క్విడ్ ప్రో కో 2.0 ప్రో కో కేసులన్నీ ఇప్పటికైనా ఒక కొలిక్కి తేవాలని.. ఒక ఆర్థిక నేరస్తుడు 11 ఏళ్లుగా బెయిల్‌పై ఉండటమేమిటని అన్నారు. 136 డిశ్చార్జి పిటిషన్లు వేసి తనపై కేసుల విచారణను ముందుకు సాగకుండా ఆర్థిక ఉగ్రవాది ఇలా న్యాయవ్యవస్థకే కొరుకుడు పడని కొయ్యగా మారితే, దర్యాప్తు సంస్థలకే పెను సవాళ్లు విసురుతుంటే భారత రాజ్యాంగం ఉనికికే ప్రమాదమన్నారు. భారత శిక్షాస్మృతికే అవమానమన్నారు.

# రహదారులపై పిచ్చి మొక్కలు తొలగించాలని వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
ప్రధాన రహదారుల కిరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయాలని జిల్లా ఆర్అండ్‌బీ అధికారులకు మహాముత్తారం బీజేపీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణ చందర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. మహాముత్తారం మండలంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి పొదలుగా ఏర్పడ్డాయని, మూలమలుపులు ఉన్నచోట ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇటీవల మండలంలోని స్థంభంపల్లి పీపీ, బోర్లగూడెం గ్రామాలకు చెందిన యువకులు బైక్ లపై వెళ్తున్న క్రమంలో రహదారిని కమ్మేసిన మొక్కల వల్ల మూలమలుపు ప్రదేశంలో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక ఢీ కొని ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యల్లో బాగంగా ప్రధాన రహదారులను కమ్మేసిన పిచ్చిమొక్కలను తొలగించాలని ఆయన వినతిపత్రంలో అధికారులను కోరారు.

# టపాసులు తయారు చేస్తుండగా భారీ పేలుడు

**- ఒకరు మృతి**



**కోనసీమ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్): :**
అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం ఏడిద గ్రామంలోని ఓ ఇంట్లో బాణసంచా తయారు చేస్తుండగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఓ యువకుడు మృతి చెందాడు. అక్కడే ఉన్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అలాగే ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమగ్రత సంస్కృతి - దేశ పురోభివద్ధే లక్ష్యం

- ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్



**ఇల్లందు,అక్టోబర్28(నినాదం న్యూస్):** సింగరేణిలో సమగ్రత సంస్కృతి–దేశ పురోభివృద్ధి' నినాదమే లక్ష్యమని ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్ అన్నారు.సోమవారం సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా జిఎం కార్యాల యంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో అవినీతి ఎండగట్టటం, అధికా రులు, కార్మికులు వివిధ డిపార్ట్మెంట్ ల్లో పనిచేస్తూ అవినీతిదారులపై ఫిర్యాదు చేస్తే విజిలెన్స్ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటుదన్నారు. సింగరేణిలో లంచం ఇవ్వడం,తీసుకోవడం,అలాంటి అధికారులకు వారికి సహకరించకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ మేరకు వాల్ పోస్టర్లు,కరపత్రాలను ప్రారంభించి ఉద్యోగులచే సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజీఎం గిరిధర్ రావు,ఏరియా ఇంజనీర్ నరసింహారాజు,డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు,డీజిఎం సర్వే బాలాజీ నాయుడు, గుర్తింపు సంఘం ఫిట్ కార్యదర్శి లచ్చిరం,ప్రాతినిధ్య సంఘము ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ఇంటిపై పోలీసుల దాడి హేయమైన చర్య

- బిఆర్ఎస్ మాజీ దిశా కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్



**కారేపల్లి అక్టోబర్ 28 నినాదం న్యూస్** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటిపై పోలీసులు దాడి హేయమైన చర్య అని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మాజీ దిశ కమిటీ మెంబర్ లకావత్ లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం కేటీఆర్ ఇంట్లో పోలీసుల సోదాలు చేయడాన్ని తప్పుబట్టారు. వారెంట్ లేకుండా పోలీసులు తనిఖీల పేరుతో దాడులకు పాల్పడటం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శ నమని మండిపడ్డారు. కేటీఆర్ బావమరిది గృహప్రవేశం సందర్భంగా జరుగుతున్న దావత్ విషయంలో లేనిపోని ప్రచారం చేసి పోలీసులు దాడి చేయడం, ఎక్కడోఏదో జరిగితే కేటీఆర్ కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్ పట్ల పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## హామీల అమలు జాప్యంపై న్యూడెమోక్రసీ ర్యాలీ




**కారేపల్లి అక్టోబర్ 28 నినాదం న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వైఎస్ఎన్ గార్డెన్‌లో జరిగిన సభలో ఎన్డీ రాష్ట్ర నాయకులు అరెల్లి కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వంద రోజులు గడిచినా ఇచ్చిన హామీలు ఆమలు కావటం లేదన్నారు. రైతులకు పంటలపెట్టిబడికి రైతు భరోసా వేయలేదు. రుణమాఫీ చేయలేదన్నారు. కౌలు రైతులను ఆదుకోవటానికి ఎలాంటి ప్రణాళిక తయారు చేయలేదని విమర్శించారు. వడ్లు సన్నాలకు రూ.5 వందలు బోనస్ అంటూ దానికి అనేక కొర్రిలు పెడుతున్నారని, దొడ్డురకం బియ్యంకు సైతం బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్తికి క్వింటాకు రూ.10వేలు, మొక్కజన్నకు రూ. 4వేలు, వరికి రూ.4వేలు పమద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు పోలూరి శ్రీనివాస్, భూక్యా శివనాయక్, బానోత్ రాంసింగ్, ఓగురి వెంకన్న, సతీష్, రాజి, లాలు, నాగమణి, శీరిష, బీమ్‌రెడ్డి, గుర్రం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో దుక్కిటెద్దు మృతి

**ఆళ్లపల్లి అక్టోబర్ 28 నినాదం న్యూస్** మండల కేంద్రానికి చెందిన మద్దెల రాములు అనే రైతు కు చెందిన దుక్కిటెద్దు తన సొంత పొలంలో పాము కాటుకు గురై తెల్లవారు జామున మృతి చెందింది. బాధిత రైతు మద్దెల రాములు తెలిపిన వివరాల ప్రకారం... రోజు లాగానే తన సొంత పొలంలో ఎద్దులు కట్టేశానని తెల్లవారి చూస్తే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దును పశు వైద్యాధికారి జెట్టి వివేక్ సూచనల మేరకు పశు వైద్యశాల సంచాలకులు రోళ్ళ కంటి రమేష్ బాబు ఘటన స్థలానికి చేరుకొని ఎద్దును పరిశీలించి పాము కాటు గురై మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి మృతి చెందిన ఎద్దు విలువ సుమారు నలభై ఐదు వేలు ఉంటుందని తెలిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ బుల్లిబాబు, మృతిచెందిన దుక్కిటెద్దు అంచనా విలువ ధ్రువపత్రాలను రైతు మద్దెల రాములకు అందజేశారు.

## బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ అధ్యక్షునిగా బొడ్డు రాజబాబు



**కాటారం అక్టోబర్ 28 నినాదం న్యూస్** బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద పల్లి జిల్లా ఇంచార్జ్ వరికిల్లా మల్లేష్, జిల్లా అధ్యక్షులు ఇరికిల్లా రాజా నర్సయ్య, కోశాధికారి నర్ల గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు సమక్షంలో మంథని నియోజకవర్గం అధ్యక్షులుగా కాటారం మండలం కేంద్రనికి చెందిన బొడ్డు రాజబాబు ను నియమించినట్టు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ కార్యకర్తలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామ గ్రామనా విస్తరింపాచేస్తూ బడుగు బలహీన అనగారిన వర్గాలకు పార్టీని చేరువ చేయడంలో బొడ్డు రాజబాబు కీలక భూమిక పోషించాడు ఆయన సేవలను గుర్తిస్తూ మంథని నియోజకవర్గం అధ్యక్షునిగా బహుజన్ సమాజ్ పార్టీ నియమించడం జరిగిందని తెలిపారు. మా మీద నమ్మకంతో ఈ నియామకానికి సహకరించిన జిల్లా కమిటీ నాయకులకు, నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**కాటారం అక్టోబర్ 28 నినాదం న్యూస్** కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామంలో రాత్రి పూట అక్రమ ఇసుక దంపులు చేసి అక్కడి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనే సమాచారంతో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. విచారణలో భాగంగా ట్రాక్టర్ ఓనర్ కందికొండ సమ్మయ్య, డ్రైవర్ సిద్ధం అభిలాష్‌పై కేసు నమోదు చేయడం జరిగినదని ఎస్సై అభినవ్ తెలిపారు.

# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు







**మణుగూరు అక్టోబర్ 28(నినాదం న్యూస్) :** మణుగూరు పట్టణంలో సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో కేకును కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకొని ఆనందం వ్యక్తం చేశారు. పొంగిలేటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు ఆయురా రోగ్యాలు సమకూర్చాలని దేవాల యంలో పూజలు కూడా నిర్వహించారు. మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో మణుగూరు పినపాక కరకగూడెం అశ్వా పురం బూర్గం పాడు మండలాల్లో పొంగిలేటి జన్మదిన వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు వందల సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు అనేకమంది రక్తదాన శిబిరానికి వెళ్లి రక్తాన్ని దానం చేశారు. అనాధాశ్రయానికి వెళ్లి వారికి తినుబండారాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పాలు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. పొంగులేటి జన్మదిన వేడుకలను మణుగూరు సబ్ డివిజన్లో అన్ని మండలాల్లో పండగ వాతావరణం మధ్య సంబరాలు చేసుకుంటూ జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. మణుగూరు పట్టణంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని యువకులు బైక్ ర్యాలీ నిర్వహించి జై శీనన్న అంటూ నినాదాలు చేశారు.

**మొండికుంటలో ఫ్లెక్సీ వివాదం ఆందోళన దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు**

అశ్వాపురం మండలం మండికుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫ్లెక్సీలను అర్ధరాత్రి దుండగులు సించి వేయడంతో వివాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి ఫ్లెక్సీని సించిన దుండగులకు వ్యతిరేకంగా ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రధాన రహదారిపై బైఠాయించారు. అనంతరం అశ్వాపురం పోలీసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి దుండిగలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చించేసిన ఫ్లెక్సీ స్థానంలో కొత్త ఫ్లెక్సీని ఏర్పాటు చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.

**ఇల్లందులో పొంగులేటి జన్మదిన వేడుకలు**



**ఇల్లందు,అక్టోబర్28(నినాదం న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ఇల్లందులో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడలిలో సంబురాలు,దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి కాంగ్రెస్ శ్రేణులు,అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అభిమాని సుమన్ వారి బృందం పెద్ద ఎత్తున తలసేమియా వ్యాధి బాధితులకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు



పాలు,పండ్లు అందజేసారు. అభిమానులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఎప్పటికీ తామంతా పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెంటే ఉంటామన్నారు. పొంగులేటి మరింత అభివృద్ధి చెంది రాష్ట్ర ప్రజలకు అన్ని రంగాల్లో అండగా నిలవాలని ఆకాంక్షించారు.



**ఇల్లందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో** కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని క్యాంప్ ఆఫీస్ వద్ద పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు,బ్రెడ్ అందించి అభిమానాన్ని చాటుకున్నారు.వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు,వైస్ చైర్మన్ జానీ పాషా,మండల అధ్యక్షుడు పులి సైదులు,కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు పులిగండ్ల మాధవరావు,మడుగు సాంబమూర్తి,బోళ్ళ సూర్యం,చల్లా శ్రీనివాస్,మండల రాము,మహిళలు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి రహిత విజిలెన్స్ వారోత్సవాలు



**మణుగూరు అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని, ప్రతి ఏడాది సింగరేణి కాలరీస్ సంస్థలో అవినీతి రహిత విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా సోమవారం సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన భద్రాద్రి స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సమగ్ర సంస్కృతి దేశ పురోభివృద్ధి అనే నినాదంతో 16/8/2024 నుండి15/12/2024 వరకు మూడు నెలల పాటు అన్ని ఏరియాలో ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సింగరేణి సంస్థ అధికారి తెలిపారు. ఈ ఉత్సవాలను భద్రాద్రి స్టేడియంలో క్రీడా ఉద్యోగులు పివి కాలనీ సింగరేణి సేవా భవన్లో సింగరేణి సేవా సమితి సభ్యులు సింగరేణి హై స్కూల్లో విద్యార్థులతో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఇన్చార్జి జనరల్ మేనేజర్ లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ అవినీతి అనేది క్యాన్సర్ కంటే భయంకరమైనదని అవినీతి అనే వ్యక్తిత్వం నే కాకుండా, సంస్థల్ని కూడా నిర్వీర్యం చేస్తుందని ఆయన అన్నారు. అవినీతి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్న మొగ్గ దశలోనే తుంచి




వేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి కాలరీస్ సంస్థలో అవినీతి ఎక్కడ ఉన్నా మొగ్గలోనే తుంచి వేయాలని సంస్థలో అవినీతి రహిత పారదర్శక పాలనపై అందరూ దృష్టి సారించాలని ఆయన అన్నారు. అవినీతి రహిత ఆవశ్యకతపై అవగాహన సదస్సులను ప్రతి ఏడాది సింగరేణి సంస్థ ఎండి బలరాం నాయక్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థలు ఎక్కడ అవినీతి జరిగినా ఏ ఉద్యోగి అవినీతి పాల్పడ్డ ఆ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులు అధికారులు అవినీతి రహితంగా నిబద్ధతో పారదర్శకంగా పనిచేసే సంస్థ పురోగతికి తోడ్పాటు అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం శ్యాంసుందర్, శ్రీనివాస్, రమేష్, వెంకట్రావు, అనురాధ సింగ్, శ్రీనివాస్ రావు రామేశ్వరరావు యూనియన్ రాంగోపాల్ ఐఎన్టియుసి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

**ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో**

# పొంగులేటి జన్మదిన వేడుకలు



- పిఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**కారేపల్లి అక్టోబర్ 28 నినాదం న్యూస్** సింగరేణి మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. పొంగులేటి జన్మదిన సందర్భంగా కారేపల్లి బస్టాండ్ సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. పి ఎస్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదానంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పొంగులేటి



అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల, మల్లెల నాగేశ్వర రావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస రావు, భూక్యరామ్మూర్తి నాయక్, దేవల నాయక్, గూగుల్ శ్రీను నాయక్, హలో ఈశ్వరి నందరాజ్, మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ డైరెక్టర్లు భానోత్ హీరలాల్, అడ్డగోడ ఐలయ్య, షేక్ మజీద్ పాష, గూగులోత్ బీముడు నాయక్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

**లావుడ్య తండాలో...** సింగరేణి మండలం లావుడియా తండా గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భారీగా పాల్గొని వారి గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నామంపై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వారు భవిష్యత్తులో మరిన్ని పదవి అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల సుభిక్షం కొరకు అనునిత్యం పరితపించే పొంగులేటి శ్రీనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ గుడి నందు గ్రామస్తులు అందరు కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగోత్ దేవా, లావుడియా వీరన్న, దరావత్ రాములు, లక్ష్మణ్ భూక్యా శంకర్, లావుడియ దూప్సింగ్, దేవా , లాకవత్ నంద,మూడ్ కృష్ణ, బోడ బద్య, లావుడియ భద్య, రఘు,కృష్ణ, కోమలు,గుగులోత్ మోహన్, రాంజీ,భూక్యా బాల, రాందాస్, గుగులత్ నారాయణ, గుగులోత్ హచ్చు, బానోత్ యుగేందర్(గోరో),గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపిడిఓలతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 40 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన




ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం ఫిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో ఆర్డిఓ కె సత్యపాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికీ అందని ద్రాక్షలా వైద్య విద్య

- సహాయానికై వైద్య విద్యార్థిని నందిని ఎదురుచూపు



**కారేపల్లి అక్టోబర్ 28 నినాదం న్యూస్** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం, కొత్తతండ గ్రామ పంచాయతీకి చెందిన బదావత్ చిన్నా పెద్ద కుమార్తె అయిన బదావత్ నందిని వైద్య విద్య ప్రవేశాలలో నార్కెట్ పల్లి, కామినేని వైద్య వైద్య కళాశలలో సీటు పొందారు. చిన్నతనం నుంచి చదువుల్లో చురుకుగా ఉండే నందిని తన పాఠశాల విద్యను డివివి పాఠశాల మాదారం నందు ఇంటర్మీడియట్‌ను కృష్ణవేణి జూనియర్ కళాశాల కొత్తగూడెంలో పూర్తిచేసింది. దంత వైద్య కళాశాలో అడ్మిషన్ ఫీజు, హాస్టల్ ఫీజు కట్టే స్తోమత తన తండ్రికి లేనందున అడ్మిషన్ కాన్సిల్ అయ్యి, చదువుకు దూరం అయ్యే పరిస్థితిలో వున్నారు. కావున జిల్లాలోని, మండలంలోని మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ నాయకులు ,దాతలు ఎవరైనా ఆదరిస్తే తను మంచి దంత వైద్యురాలై సమాజానికి సేవ చేస్తానని తను ఆశభావాన్ని వ్యక్తపరచడం జరిగింది. దయ తలచి ఈ పేద విద్యార్థిని ఆదుకొని తన చదువుకు సహకారం అందించాలని కోరారు. పూర్తి వివరాలకు బదావత్ చిన్నా తండ్రి పేరు రాంచంద్ 9502499606కు సంప్రదించగలరని పేర్కొన్నారు.

## పిఆర్‌సి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**చింతపల్లి, అక్టోబర్ 28 (నినాదం న్యూస్)** డి,ఎ,పి ఆర్ సి,పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో తాసిల్దార్ రమాకాంత్ శర్మకు ఆ సంఘ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సొనగంటి వేణుగోపాల్, శివకోటి కిరణ్ కుమార్‌లు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యా యులకు చెల్లించవలసిన ఐదు డిఏలు, ఏరియర్స్, పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్‌సిని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నేలంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పట్ల అవగాహన

**పినపాక (అక్టోబర్ 28) నినాదం న్యూస్** తెలంగాణ గవర్నమెంట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు ది గాడ్ తెరిసా మహిళా మండలి సంస్థ ద్వారా పినపాక మండలం గోవిందపురం గ్రామం నందు సోమవారం నాడు హెచ్ఐవి మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో హెచ్ఐవి వచ్చే మార్గాలు, నివారణ మార్గాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ మేనేజర్ వట్టి సాగర్ రెడ్డి వచ్చి హెచ్ఐవి అనేది నాలుగు మార్గాల ద్వారా వస్తుంది అవి హెచ్ఐవి సోకిన వాళ్ళతో కండోమ్ లేకుండా సెక్స్ చేయటం వలన, హెచ్ఐవితో ఉన్న వ్యక్తి వాడిన సూదులు, వాడడం ద్వారా, హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకి, హెచ్ఐవి వచ్చిన వాళ్ళ రక్తం ఎక్కించుకోవడం ద్వారా వస్తుందని వివరించారు. హెచ్ఐవి ఉన్న వాళ్ల మీద వివక్ష చూపించకూడదని, చూపుతే 2017 యాక్ట్ ప్రకారం చట్టరీత్యాలు తీసుకుంటారని చెప్పారు. అలాగే మీకు ఏదైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1097కి ఫోన్ చేసి సలహాలు సూచనలు తీసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక హెల్త్ వర్కర్ జి కల్పనా, కుమారి, ప్రభావతి ఆశ వర్కర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి

**- భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్**
స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలి అని భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాపోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ బాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కారం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 23 మంది బాధితుల నుంచి అర్జీలను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ, సీఐలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగిందని అన్నారు.
ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించు కోవాలని ఎస్పి కోరారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**- యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**- వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేత**
**- కోదాడ పట్టణ సీఐ రాము**




**కోదాడ అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కోదాడ పట్టణ సిఐ రాము అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా సోమవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతూ సమాజం ప్రశాంతంగా నిద్రిస్తుంటే పోలీసులు తెల్లవారులు మేలుకొని ఉంటారని తెలిపారు. అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు మార్కండేయ, అధ్యక్షులు లాజర్ వివిధ పార్టీల నాయకులు షేక్ నయీమ్, పంది తిరపయ్య,షరీఫ్, నజీర్,కర్ల సుందర్ బాబు, అలిమ్, రాహుల్,వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
కెఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 19, 81, 84 బ్యాచ్ బికాం చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులో సోమవారం ఆనంద ఉత్సవాలతో జరుపుకున్నారు. నాలుగు దశాబ్దాల అనంతరం జరుపుకున్న ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు. అప్పుడు ఆంగ్లం బోధించిన మేరీ కుట్టి మేడంను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తోట రవీందర్

**మంగపేట, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :**
ములుగు జిల్లా మంగపేట తహసీల్దార్‌గా తోట రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంగపేట తహశీల్దార్‌గా ఉన్న బైరి వీరాస్వామి ఆగష్టు 31న రిటైర్మెంట్ అయ్యారు. అప్పటి నుండి మంగపేట డిప్యూటి తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేశ్వరరావు మంగపేట ఇంచార్జ్ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు.





శనివారం ములుగు జిల్లాలో జరిగిన తహసీల్దార్ల బదిలీలలో భాగంగా ములుగు జిల్లా ఎస్.ఎస్ తాడ్వాయి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న తోట రవీందర్ ను మంగపేట తహశీల్దార్ గా బదిలీ చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సోమవారం తోట రవీందర్ మంగపేట తహసీల్దార్ గా విధులలో చేరారు. నూతన తహసీల్దార్‌గా విధులలో చేరిన తోట రవీందర్‌కు డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ తమ రెవెన్యూ అధికారులు, సిబ్బంది సహకారంతో తన పరిధిలో ఉన్నంత వరకూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లు పెండింగ్‌లో లేకుండా చూస్తానని అన్నారు. అనంతరం రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన మంగపేట మండలం మల్లూరులోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహా స్వామి వారిని దర్శించుకున్నారు.




**- చేసిన పనులకు విడుదల కాని నిధులు పనుల పెంపుతో తీవ్రమైన ఒత్తిడి**
**- పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి**
**- పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటున్న ఉన్నతాధికారులు**
**- సెలవుపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శులు**

**కోదాడ, అక్టోబర్ 28 (నినాదం న్యూస్):**
గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు విధుల నిర్వహణ కత్తిమీదసాముల తయారైంది. ప్రత్యేక అధికారుల పాలన ప్రవేశపెట్టిన తర్వాత పనిభారము అధికమవడంతో కార్యదర్శులు ఒత్తిడికి గురువుతున్నారు. ఒకవైపు సొంత పైసలు వెచ్చించి గ్రామాల్లో పనులు చేపడుతూ మరోవైపుబిల్లులు రాక అప్పుల పాలు కావలసిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నుండి నెలల తరబడి నిధులు రాకపోవడంతో ఏమి చేయాలో తోచక సెలవులపైవెళున్నారు. పలు కారణాలతో ఉన్నతాధికారులకు సెలవులు మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకొని సెలవులపై వెళ్లిన కార్యదర్శులు ఎంతో మంది ఉన్నారు. ఉన్న కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారిపైమరింత భారం పడి వారు కూడా సెలవు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఫిబ్రవరి 2 నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఏడు మాసాలుగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నెలసరి వేతనం సైతం గ్రామాల అభివృద్ధిపనులకు కొందరు కార్యదర్శులు కేటాయించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో పనులు చేయకపోతే ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు ప్రజా ప్రతినిధుల ఒత్తిడిని మరోవైపు ఉన్నతాధికారుల ఆగ్రహానికి తట్టుకోలేక సెలవులు పెట్టుకుంటున్నారు. ఇదేపరిస్థితి కొనసాగితే గ్రామాల్లో కార్యదర్శులు అంతా సెలవుపై వెళ్తే పరిస్థితి మరోలా ఉంటుంది నిత్యం వివిధ పనులలో తల మునకలైనా కార్యదర్శులు అంతా సెలవుపై వెళ్తే పరిస్థితి మరోలా ఉంటుంది. నిత్యం వివిధ పనులలో తల మొనకలైనా కార్యదర్శులకు పని భారము తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుంది. ఏడు మాసాలుగా చేసిన పనులకు బిల్లులు రాక ఎదురుచూస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పనులకు సంబంధించి బిల్లులు ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ అధికారులకు కూడా పంపారు. నేటికీ ఒక్క బిల్లు కూడా మంజూరు కాకపోవడంతో ఇంకా పెట్టుబడి పెట్టక తప్పేటట్లు లేదని కార్యదర్శులు వాపోతూన్నరు. గ్రామస్థాయిలో ఈ సమస్య వచ్చిన అందుకు బాధ్యత కార్యదర్శి వహించాల్సి ఉంటుంది. మండల జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్పటికీ వారు సైతం పంచాయతీ కార్యదర్శులను పురమాయించక తప్పదు. ఇంతమంది మధ్య నలుగు తున్న పంచాయతీ కార్యదర్శులు ఏమితోచని స్థితిలో ఉండిపోతున్నారు. గ్రామాల్లో వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తున్నాయి. వాటి నివారణలో ప్రత్యేక శ్రద్ధ వహించడంలో కార్యదర్శిలు కీలక పాత్ర పోషిస్తున్నారు. దోమల నివారణ మందుల పిచికారి, నీరు నిల్వ ఉన్న గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడము పారిశుద్ధ్య పనులు చేపట్టడం, వైద్య శిబిరాలు గ్రామాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం తదితర పనులు కార్యదర్శులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. మంచినీటి ట్యాంకులకు ఏర్పాటు చేసిన విద్యుత్ మోటార్లు కాలిపోతే మరమ్మతులు జరిపించి అందుకు తీసుకుంటున్నారు. ఈ విధంగా మరెన్నో పనులు చేపట్టడంలో గ్రామాల్లో వారు ప్రధాన భూమిక వహిస్తున్న సంగతి తెలిసిందే ఈ క్రమంలో ఒత్తిడిని తట్టుకోలేక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నామంటూ అధికారులకు సెలవుల నిమిత్తము దరఖాస్తులు చేసుకుని సెలవుపై ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది కార్యదర్శులు వెళ్లారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ప్రస్తుతము 90 మంది సెలవుపై వెళ్లినట్ల సమాచారం. నల్లగొండ జిల్లాలో 844గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటికీ 170 మంది కార్యదర్శులు సెలవుపై వెళ్లినట్లు సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. జిల్లాలో కూడా పలువురు కార్యదర్శులు సెలవుపై వెళ్లారు. ఉమ్మడి. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సామూహికంగా సెలవుపై వెళ్లే పనిలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఇప్పటికీ మరి కొంత మంది సెలవుకోసం దరఖాస్తులు పెట్టుకోగా అధికారులు అనుమతి ఇవ్వనట్లు తెలుస్తుంది. అంతా సెలవులపై వెళ్లితే గ్రామాల్లో పనులు కొనసాగడం కష్టమని ఉద్దేశంతో సెలవులు మంజూరు చేయడం లేదు. ప్రతి రోజు ఉదయం 7 గంటలకే గ్రామాలకు చేరుకుంటున్న కార్యదర్శులు ఇళ్లకు చేరేసరికి రాత్రి అవుతుంది. ఉదయాన్నే గ్రామాల్లో ఉండి రోజువారి శానిటేషన్ రిపోర్టు ఉన్నత - అంధికారులకు పంపాల్సి ఉంటుంది. మురుగు కాలువ శుభ్రం చేయడంమొదలుకొని ఇళ్లపన్నులు వసూళ్లు, వీధిదీపాల ఏర్పాటు, వైకుంఠధామాలు,ఆ ప్రకృతి వనాల నిర్వహణ, డంపింగ్ యార్డ పర్యవేక్షణ, నర్సరీలో మొక్కలపెంపకం ఉపాధి పథక పనులు గ్రామీణ నీటి సరఫరా ఓటర్ల జాబితా,పారిశుద్ధ్య పనులు ప్రగతి తదితరాంశాలకు సంబంధించి వివరాలను ప్రత్యేకయాప్లో పోస్ట్ చేయాల్సి ఉంటుంది. ఆయా ప్రదేశాల్లో ఫోటోలు దిగి యాప్లో పంపాల్సిన బాధ్యత కార్యదర్శులది. ఎన్ని రకాల పనులుకార్యదర్శులపై ఉన్నాయో అర్థమవుతుంది. పనుల సంఖ్య పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. గ్రామాల్లో నూతన ఓటర్ల నమోదు, మార్పులుచేర్పులకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతుంది. బిఎల్ఓలతో పంచాయతీ కో కార్యదర్శులు గ్రామాల్లో ఇంటింటి సర్వే చేపట్టి కార్యక్రమ విజయవంతానికి 3. తోడ్పడుతున్నారు. గ్రామాల్లో పనులు చేపట్టేందుకు మాత్రం ఇప్పటికీ కార్యదర్శులు మాత్రం చేతికిమించి ఖర్చు చేస్తున్నారు. ఒక కార్యదర్శి లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేసి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు నెలవారీగా వేతనాలు చెల్లించకపోవడంతో కొందరు మానేస్తున్నారు. కొత్తవారు ముందుకొచ్చే - పరిస్థితి కనిపించడం లేదు. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు 7 నిలిచిపోతున్నాయి. ప్రజల నుండి కార్యదర్శులకు ఒత్తిడి వస్తుంది ఇది కూడా కార్యదర్శులకు సమస్యగా మారడంతో సెలవుపై వెళ్లక తప్పడం లేదు. కుటుంబ పోషణకి వేతనాలు సరిపోక ఇబ్బందులు పడుతుంటే గ్రామాల్లో అభివృద్ధి పనలకు ఎలా వెచ్చించాలి అని కార్యదర్శులు మదనపడుతున్నారు. పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.8,500 గ్రామ నేత పంచాయితీల పాలక వర్గాలు చెల్లిస్తారు. సదరు వేతనాలు నెలల తరబడి చెల్లించకపోవడంతో పారిశుధ్య కార్మికులు కూడా పనులు చేసేందుకు ఆసక్తి చూపటం లేదు. గ్రామ పంచాయతీలో నిధులు లేక వచ్చే ఆదాయం రాక వేతనాలు పెండింగ్ పడుతున్నాయి. ఇది కూడా కార్యదర్శులకు సవాలుగా మారింది. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు కూడా తక్కువగా ఉన్నారు. సాధి జనాభాకు అనుగుణంగా కార్మికులు లేకపోవడంతో ఉన్న వారిపై నే పని ఒత్తిడి పడుతుంది. గ్రామాల్లో కార్మికుల సంఖ్య పెంచి నెలవారీగా వేతనాలు చెల్లిస్తే పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయవచ్చు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లు, జిల్లా పంచాయితీ అధికారులు కార్యదర్శులపై చర్యలు తీసుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయి. నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైతే సస్పెన్షన్ కూడా చేస్తున్నారు. దీంతో ఆందోళనకు గురవుతున్న కార్యదర్శులు ముందు చేరడ జాగ్రత్తగా సెలవులపై వెళ్తున్నారు. ఏది ఏమైనా గ్రామ పంచాయితీలకు ఎన్నికలు నిర్వహిస్తే కార్యదర్శులు ఇబ్బందులు తొలగనున్నాయి.

# మిర్చి ఘాటును... భరించలేక పోతున్నాం బాబోయ్

**- విద్య హెర్బ్స్ ప్రవేట్ ఫ్యాక్టరీతో ప్రజల ప్రాణాలు గాలిలోకి**
**- రైతులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్న మిర్చి ఘాట్**
**- మత్స్యకారులకు ఆర్థిక నష్టం**
**- కలుషితమవుతున్న చెరువులు**
**- అధికారులు, ప్రజా ప్రతినిధులు సమస్యలపై స్పందించాలి**
**- మరిపెడ నాయకులు, యువకులు**



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 28(నినాదం న్యూస్)**
మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని విద్య హెర్బ్స్ ప్రవేట్ మిర్చి ఫ్యాక్టరీ నుండి వేలువడే పొగ గాలిలో కలుషితమై మరిపెడ గ్రామ ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందని గ్రామస్తులు మిర్చి ఫ్యాక్టరీ ముందు సోమవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 నెలల నుండి విపరీతమైన ఘాటుతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామన్నారు. కలుషితమవుతున్న గాలిని తెలుసుకోవడం వలన చిన్నపిల్లలు అనారోగ్యాలకి గురవుతున్నారని వయసు పైబడిన వారు శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్య హెర్బ్స్ మిర్చి ఫ్యాక్టరీ చుట్టు పక్కల వ్యవసాయ భూములు అధికంగా ఉండడంతో ఫ్యాక్టరీ నుండి వేలువడే ఘాటుతో వ్యవసాయ పనులు చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతుందని అన్నారు. గాలి కాలుష్యం కారణంగా శ్వాసకోస,చర్మ వ్యాధులు ఏర్పడుతుందనే భయానికి కూలీలు రాక పనులు నిలిచిపోతుందని వాపోయారు. కూలీ రేట్లు పెంచినా కూడా వ్యవసాయ పనులకు కూలీలు రావడం లేదన్నారు. మిర్చి ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే రసాయనం కలిసిన వ్యర్థమైన నీరు చెరువులో కలవడం వలన చేపలు చనిపోయి మత్స్యకారులకు ఆర్థిక నష్టం వస్తుందన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మత్స్య శాఖపై ఆధారపడి జీవించే కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్నయన్నారు. గతంలో స్థానిక మరిపెడ ఎమ్మార్వో, మహబూబాద్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశామని అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫ్యాక్టరీ ముందు ధర్నా చేస్తే పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన ఎలాంటి ఫలితం రాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు త్వరగా స్పందించి సమస్య పరిష్కరించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,యువకులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# 15వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి),అక్టోబర్ 28(నినాదం న్యూస్):**
తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో 15వ రోజు సోమవారం సైతం అన్నదానం కొనసాగింది. దాతల సహకారంతో 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని దాతలు ఎవరైనా ఉంటే సహాయ సహకారాలు అందించేందుకు దేవాలయ కమిటీని సంప్రదించవలసిందిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. పందిరి వీరయ్య, ఎరసాని రవి, గవిని రామకృష్ణ, కొల్లూరు మహా లక్ష్మయ్య, సిహెచ్ రామకృష్ణ, కక్కిరేణి రామారావు, తనబోయిన వెంకటేశ్వర్లు, దండు రమేష్ 300 స్వాముల పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికపై టీచర్లకు అవగాహన సదస్సు



**మంగపేట, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :**
నల్గొండ - ఖమ్మం - వరంగల్ ఎమ్మెల్సీ (టీచర్ల స్థానం) ఎలక్షన్స్‌లలో భాగంగా ములుగు జిల్లా మంగపేట తహశీల్ కార్యాలయం మంగపేట మండలంలోని టీచర్లకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపేట తహశీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ టీచర్లు తమ ఎమ్మెల్సీ ( టీచర్ల స్థానం ) ఓటు హక్కు కోసం నవంబర్ 6 వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్ణీత గడువులోపు టీచర్లు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ జబ్బారు మల్లేశ్వర్ రావు , మండల విద్యా శాఖ అధికారిణి పొదెం మేనక, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, మండలంలోని టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటడం ఖాయం : బీఎస్పీ

**చౌటుప్పల్ అక్టోబర్ 28(నినాదం న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ బరిలో దిగి సత్తా చాటడం ఖాయమని బీఎస్పీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, నల్గొండ జిల్లా ఇంచార్జి కత్తుల కాన్షిరాంలు అన్నారు. బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ సమీక్ష సమావేశం చౌటుప్పల్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించారు. బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో బీఎస్పీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అనంతరం మునుగోడు నియోజకవర్గం స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, నల్గొండ జిల్లా ఇంచార్జి కత్తుల




కాన్షిరాంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎస్పి పార్టీని ప్రజల్లో మరింత విస్తరింప చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలం నుంచి పోటీలో నిలుస్తామన్నారు. భవిష్యత్తులో బీఎస్పీ మరింత పుంజుకుంటుందన్నారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి, ఏర్పుల అర్జున్, నేరెళ్ల ప్రభుదాస్, కోశాధికారి కత్తుల పరమేష్, మండల నాయకులు మాధ రమేష్, సుక్క రాములు, చిరంజీవి, నర్సింహా, నితీష్, నాగేష్, కత్తుల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**
**అక్టోబర్ 28 నినాదం న్యూస్**
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయ హాలులో సోమవారం నాడు అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా సమస్యల విజ్ఞానలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రతి ఫిర్యాదును స్వయంగా స్వీకరించి, వాటికి తగిన పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులలో కొన్ని..**

- కాటారం గ్రామం, మండలానికి చెందిన పయ్యావుల పర్వతాలు తనకు 30 గేదెలు ఉన్నాయని వాటి సంరక్షణకు ఉపాధి హామీ పథకం కింద క్యాటిల్ షెల్టర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నానని, ఏపీఓ అంచనాలు తయారుచేసి పిడి కార్యాలయానికి పంపించారని ఇంతవరకు మంజూరు కాలేదని కావున తనకు ఉపాధి హామీ పథకంలో కాటిల్ షెల్టర్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డీఓకు ఎండార్స్మెంట్ చేశారు.
- ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సెక్యూరిటి, పేషేంట్ కేర్ మరియు శానిటేషన్ సిబ్బంది రెండు నెలలుగా వేతనం సరిగా రావడం లేదని, నెల వేతనం 15 వేలు కాగా 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ఈపీఎఫ్,
ఈ ఎస్ ఐ కటింగ్స్ గురించి అడిగితే సరియైన సమాధానం ఇవ్వడం లేదని, గత రెండు సంవత్సరాలు నుండి ఒకటే యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ఐడి కార్డ్స్ ఇవ్వడం లేదని, యూనిఫామ్ కొరకు తమ నుండి 4200 వసూలు చేసి ఒకటే ఇచ్చారని క్రమం తప్పక ప్రతి నెల వేతనాలు ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఎండార్స్మెంట్ చేశారు.
- మహదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామానికి చెందిన పత్తి బుచ్చయ్య 2023 సంవత్సరం వరకు గ్రామ రెవెన్యూ సహాయకులుగా మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించానని వీఆర్వోలకు పదోన్నతులు కల్పనలో భాగంగా తనకు చైన్ మెన్ పదోన్నతి కల్పిస్తూ ఆర్డిఓ కార్యాలయం భూపాలపల్లి నియమించారని తాను దివ్యాన్గుడనని, 80 సంవత్సరాలు.పై బడిన వయోవృద్ధురాలైన తల్లి కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నదని, తన ఆరోగ్య సంరక్షణ బాధ్యత



తనపై ఉందని 50 కిలోమీటర్ల దూరం నుంచి రావడం, పోవడం ఇబ్బందిగా ఉందని తన పరిస్థితిని పరిశీలించి మహాదేవపూర్ లేదా పలిమేల తహసీల్దార్ కార్యాలయమునకు డిప్యూటేషన్ కానీ బదిలీ కానీ చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగ చర్యలు నిమిత్తం కలెక్టరేట్ ఏఓకు ఎండార్స్మెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

- మలక్‌పేట్ ఎక్సైజ్ సీఐ గోపాల్



**మహేశ్వరం, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** పండగ సమయంలో మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మలక్ పేట్ ఎక్సైజ్ సిఐ గోపాల్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం జర్నలిస్టులతో ఆయన మాట్లాడుతూ... దీపావళి పండుగ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, టపాకాయలు కాల్చేటప్పుడు ప్రజలందరూ జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. అనంతరం దీపావళి పండుగ నేపథ్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు మలక్ పేట్ ఎక్సైజ్ పోలీస్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్మకాలకు తావు లేకుండా గట్టి నిఘా పెట్టామన్నారు. ఇటీవల చేపట్టిన తనిఖీల్లో హసేన్ డ్రగ్స్ 130 గ్రామ్స్ సీజ్ చేశారమన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర దేశాల నుండి ఎగుమతి దిగుమతి చేసిన మద్యపానం ఇతర దేశాల నుంచి అమ్మకాలు చేసిన, ఓల్డ్ హౌసెస్, ఫంక్షన్ హాల్, ఫామ్ హౌస్, కోళ్ల ఫారంలో, కిరణా షాపులో ఇంట్లో డంపు చేసిన గాని బెడ్ రూమ్లో దాచిపెట్టిన గాని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సారా, గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అమ్మినా, నిల్వ చేసినా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్, గంజాయి, మద్యం విక్రయిస్తున్నట్టు తెలిస్తే.. ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. నకిలీ మద్యం, తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని గుర్తించడానికి 'వేరిట్' యాప్లో చెక్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన మేదస్సుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు

- నల్ల రాధకృష్ణ చేతులమీదుగా శివకుమార్ కు అవార్డు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డులు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రధానం చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో బహుజన గొంతుకలై సమాజంలో వివక్ష ధోరణిపై గొంతెత్తి వినిపిస్తున్న వారికి మరియు మహనీయుల ఆలోచన విధానాన్ని ప్రచారం చేసి జయంతులను ఘనంగా నిర్వహించిన బహుజన మేధస్సులను గుర్తించి ప్రధానం చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు తాండూర్ పట్టణానికి చెందిన శివకుమార్ కు అందజేయడం జరిగింది, తమను గుర్తించి ఇంతటి గౌరవప్రదమైన అవార్డును అందజేసినందుకు బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణకు శివకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎంపిక



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎంపికయ్యారు . ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా ఉండి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గా మహేందర్ రెడ్డి,కోశాధికారి గా రవి తో పాటు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ క్రీడ కబడ్డీకి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా క్రీడను అభివృద్ధి చేస్తానని అందుకు కావలసిన క్రీడాకారులు తయారయ్యే విధంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు పూర్తి బాధ్యతగా కబడ్డీ క్రీడను గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దుతానని వీరేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. తనకు కబడ్డీ అభివృద్ధి కోసం సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లాలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాను ప్రదర్శించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** అక్టోబర్ 29న (మంగళవారం) బూత్ స్థాయిల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ నియోజకవర్గంలోని 1133 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు ముసాయిదా జాబితాలను ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండలాలతో పాటు నారాయణపేట 4 మండలాలు, మహబూబ్ నగర్ (2) మండలాలు గండీడ్, మామదాబాద్ లలోని బూత్ స్థాయి అధికారులు మంగళవారం ఓటర్ ముసాయిదా జాబితాలను కార్యాలయ నోటీస్ బోర్డులలో ప్రదర్శింపచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ జాబితాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లయితే జాబితాలో తమ పేర్లు నమోదు కాని ఎడల 18 సంవత్సరాలు నిండిన యువత జనవరి 1, 2025 నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు వీలుగా ఉంటుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పామేన బీమ్ భరత్



**చేవెళ్ల అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు గౌరవ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి జన్మ దినోత్సవం సందర్భంగా, మినిస్టర్ క్వార్టర్స్‌లో వారి స్వగృహం లో చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ మర్యాద పూర్వకంగా కలిశారు.వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛ అందజేశారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజవర్గంలోని నవాబ్ పెట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, శంకర్ పల్లీ మండలం సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఇంద్రరెడ్డి, శరత్ రెడ్డి మొయినాబాద్ మండల సీనియర్ నాయకులు రాజు, దయానంద్ గౌడ్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం డివిజన్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని శాసనమండలి చీఫ్ విప్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాసనమండలి చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సూరారం 129 డివిజన్ లో నెలకొన్న పలు సమ స్యలు వివరించి సమస్యల పరిష్కారం చేపట్టాలని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, వెంకటేష్, రజాక్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# వికారాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా

- స్పీకర్ ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా పద్ధతి అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** వికారాబాద్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ లో రూ. 1.14 కోట్లతో నూతనంగా నిర్మించే 24 దుకాణాల సముదాయానికి భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్. సోమవారము వికారాబాద్ మార్కెట్ కమిటీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఇక్కడే ఖర్చు చేసుకోవచ్చని, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి అనుమతులు ఇచ్చారని , అవసరమైన పనులు చేసుకోవాలని, మార్కెట్ లో అవసరమైన ఇతర వసతులకు కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. వచ్చే అయిదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని భారీ ఎత్తున అభివృద్ధి చేస్తాను. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న కార్మికులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తారు, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే వరకు విశ్రమించరు అన్నారు.వుడా ఏర్పాటుతో జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరగబోతుందన్నారు.పట్టణాలు, గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

# ఘనంగా కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆశీస్సులు పొందిన శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లా పూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ ముఖ్య నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ను మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందజేశారు. రాబోయే కాలంలో ప్రజాసేవలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, ప్రజల మధ్య మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి నాయకుడు ప్రజాసేవకుడిగా ప్రజల మధ్యనే జీవిస్తూ ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలిచి వారికి చేయూతను అందించడమే నాయకుడి లక్ష్యమని ఎమ్మెల్యే సూచించారు.

# స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ విద్యార్థుల డిమాండ్
- అంబేద్కర్ కూడలి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ
- రెవెన్యూ సిబ్బందికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**కొడంగల్ నినాదం :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) కొడంగల్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలనీ కొడంగల్ పట్టణం లోని అంబేద్కర్ కూడలి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ జిల్లా సహాయ కార్యదర్శి, కొడంగల్ నియోజకవర్గం అధ్యక్షుడు రాజు కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ 8,300 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని, గత ప్రభుత్వం విద్యార్థులను మభ్యపెడుతూ స్కాలర్షిప్ ఫీజు రీయంబస్మెంట్ విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేస్తామని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక హామీలు ఇచ్చిందనీ, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వకపోవడం దారుణమన్నారు.స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కట్టాలని విద్యార్థుల పై వత్తిడి తెస్తున్నారనీ,వార్షిక ఫలితాలు వెలువడిన తర్వాత సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆపుతున్నారనీ, స్కాలర్షిప్ రాలేనందున ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థుల పైన ఒత్తిడి చేస్తున్నారనీ, ఈకారణంగా ఎంతో మంది విద్యార్థులు డబ్బులు కట్టలేక ఉన్నత విద్య అభ్యసించ లేక చదువుకు దూరం అవుతున్నారనీ వాపోయారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, కళాశాల యాజమాన్యాల వత్తిడి మూలంగా చాలా మంది విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి స్కాలర్షిప్ ఫీజు రియంబస్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ కొడంగల్ కమిటీ తరఫున వారు డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకపోతే ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎస్ ఎఫ్ ఐ కమిటీ సభ్యులు నగేష్, మల్లేశ్వరి, బాను, విజయ్ పాల్గొన్నారుం

# దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువు

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సేరి సతీష్ రెడ్డి సవాల్



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (నినాదం) :** దమ్ముంటే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో గెలవాలని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఓ ప్రకటనలో సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధిని మరిచి, ప్రతిపక్షాలపై కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారన్న మాధవరం కృష్ణారావు విమర్శలకు స్పందించిన ఆయన విడుదల చేసిన ప్రకటనలో పై విధంగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సుద్దపూస మాటలు మానుకో చెరువుల అభివృద్ధి పేరుతో చెరువు స్థలాలను మాయం చేసి, అక్రమంగా సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి పేరుతో వస్తే రాజీనామా చేయాలని సవాల్ విసురుతున్నావు కదా. గతంలో నీకు టిడిపి వాళ్ళు ఓట్లు వేసి గెలిపిస్తే నువ్వు కూడా అభివృద్ధి పేరుతోనే కదా టిఆర్ఎస్ పార్టీలోకి పోయావు అప్పుడు నువ్వు రాజీనామా చేసావా అని ప్రశ్నించారు. అసలు నీకు దమ్ముంటే గత ఎన్నికల్లో 95 శాతం అభివృద్ధి జరిగిందని ఎన్నికల్లో కెళ్ళి ప్రజలు నిన్ను నమ్మి గెలిపించారు కదా అదే మాట ఇప్పుడు చెప్పి రాజీనామా చేసి ఇప్పుడు ఎన్నికల్లోకి వచ్చి ఎమ్మెల్యే పదవి కి రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అసలు నువ్వు నమ్ముకున్న పార్టీకి మోసం చేసి టిఆర్ఎస్ లో చేరలేవా? ఇది ప్రజలకు తెలియదా? అని అన్నారు. అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ కాంగ్రెస్ పార్టీని విమర్శలు చేస్తే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు భవిష్యత్తులో రాజకీయ పుట్టగతలే ఉండవని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టించి ఉద్యమకారులను అణిచివేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. బిజెపి కాంగ్రెస్ ఒకటేనని మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కేడర్ తో బిజెపికి పని చేయించి ఓట్లు వేసి టిఆర్ఎస్ అభ్యర్థికి మోసం చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఎవరు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో కాలమే నిర్ణయిస్తుంది ఇది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గమనించాలని సూచించారు.

# జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్ :** జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాలమేరకు జిల్లాలోని అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపైన దాడులు నిర్వహించారు. ఇటీవల జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించిన వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం అధికారులు వికారాబాద్ టౌన్ %ూా% పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడే వారిని అదుపులోకి తీసుకొని 06 మంది సభ్యులను పట్టుకొని పేకాట లో గల ? 21,570/- రూపాయలు డబ్బులు,4 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చెయడం జరిగింది. వికారాబాద్ పిఎస్ పరిధిలోని సూర్యప్రకాష్ కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న 2 వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం (7.8) క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని పిడిఎస్ బియ్యన్ని తరలిస్తున్నా 2 ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. మరియు జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం యాలాల్ %ూా% పరిమితులలోని మార్కండేయ కాలనీలో పేకాట ఆడుతున్న వారిపైన దాడి చేసి పేకాట ఆడుతున్న 07 సభ్యులను పట్టుకోవడం జరిగింది. పేకాట ఆడుతున్న ? 16,120/- రూపాయలు,మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని యాలాల్ పీఎస్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. టాస్క్‌ఫోర్స్ బృందం తాండూరు టౌన్ %ూా% పరిధిలోని అంతారం గ్రామంలో పేకాట ఆడుతున్న వారి పై దాడి చేసి పేకాట ఆడుతున్న (06) సభ్యులను పట్టుకొని వారి నుండి ? 10,090/- రూపాయలు 6 మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేయనుకోని సిజ్ చేయడం జరిగింది. ఇట్టి వారి పైన తాండూర్ %ూా% లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగిన, ఇసుక, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా లు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్రమ రవాణాలు, అసాంఘిక కార్యకలాపాల గురించి టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారిని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి తెలియజేయడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానయాక్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 నినాదం న్యూస్:** సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (119 ) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, రైతు రుణ మాఫీ, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ ,ఆర్డిఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యలకు.. దశతిరిగేలా ప్రగతి పనులు

- మేయర్ శాంతి



**జవహర్ నగర్, అక్టోబర్ 28( నినాదం న్యూస్) :** దశాబ్దాల సమ్యలకు దశతిరిగేలా ప్రగతి పనులతో మెరిపిస్తున్నామని, గబ్బిలాల్పేటలో సమస్యల విలయ తాండవం కనిపించేదని. నేడు అందమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలతో అభివృద్ధి చెందుతుం దని మేయర్ శాంతి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని 18వ డివిజన్ గబ్బిలాల్పేటలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 10లక్షలతో సోమవారం భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ జవహర్ నగర్ స్థితిగతులు మారునున్నాయని, 100ఫీట్ల రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, కొమురయ్య, శ్రీను, రాజు, గణేష్, వినోద్, సాయి, మహిళలు పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్లో సమస్యలు పరిష్కరించాలని ఉపకమిషనర్‌కు వినతి




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పలు ప్రాంతాలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు పరిష్కరించాలని గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డిని టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరామారం డివిజన్లో నెలకొన్న సమస్యలను అధికారులచే పరిశీలన చేయించి ఆ సమస్యలను త్వరితగతిగా పరిష్కరించాలని కోరారు. అందుకు ఉప కమిషనర్ మల్లారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చినట్లు సొంటి రెడ్డి పున్నారెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పి.ఎం రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెంకట స్వామి, చిత్తారమ్మ దేవి నగర్ కాలనీ జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌ని కలిసిన నూతన కమిషనర్ సాబీర్ అలీ



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సాబీర్ అలీ సోమవారం మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ నూతన కమీషనర్‌ను శాలువాతో సత్కరించి,అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మేనేజర్ పవన్ కుమార్, అధికారులు దాసయ్య,సుకృత ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని బిల్వపత్రం



బిల్వపత్రం... దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది. కీళ్ల సంబంధ వ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది. శరీర దుర్వాసనను తగ్గిస్తుంది. అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా పని చేస్తుంది. మారేడు దళము గాలిని, నీటిని దోష రహితము చేస్తుంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడ తాయి. అతిసార వ్యాధికి దీని పండ్ల రసాయనం చాలా మంచి మందు. ఆయుర్వేదములో వాడు దశమూల ములలో దీని వేరు ఒకటి. మొలలకు ఇది మంచి ఔషధము. మెంతిపొడితో కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీని ఆకుల రసము షుగర్ వ్యాధి నివారణకు చాలా మంచిది. మారేడు పండ్ల వాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. దీనిని శరీరానికి చల్లదనాన్నిచ్చే గుణం ఉంది. అలాగే విరేచనకారిగా కూడ పనిచేస్తుంది. సగం పండిన పండు జీర్ణ శక్తిని పెంచుతుంది. బాగా పండిన పండులోని గుజ్జు రోజూ తింటే దీర్ఘకాలికంగా మలబద్ధ సమస్యతో సతమతమయ్యే వారికి ఎంతో ఉపయో గపడుతుంది. మారేడు గుజ్జుని పాలు, పంచదారతో కలిపి తీసుకుంటే వేసవి పానీయంగా కూడా బావుంటుంది. ప్రేగులను శుభ్రపరచడమే కాకుండా, వాటిని శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది. మారేడులో ఉన్న విచిత్రం ఏమిటంటే బాగా పండిన పండు విరేచనకారిగా ఉపయోగపడితే, సగంపండిన పండు విరేచనాలు ఆగటానికి ఉపయోగపడుతుంది. జిగురు విరేచనాలవుతున్నా సగం పండిన మారేడు పండు ఎంతో ఉపకరిస్తుంది. మారేడు ఆకుల కషాయాన్ని కాచుకుని తాగితే హైపవర్ ఎసిడిటీ లాంటి గ్యాస్ట్రిక్ సమస్యలు తగ్గుతాయి. మారేడు ఆకుల కషాయాన్ని నువ్వుల నూనెతో కలిపి కాచి, దానిని తలస్నానానికి ముందుగా రాసుకుంటే తలస్నానం చేసిన తర్వాత జలుబు, తుమ్ములు వచ్చేవారికి బాగా ఉపయోగపడుతుంది. బిల్వ ఆకులు జ్వరాన్ని తగ్గిస్తాయి. బిల్వ ఆకుల కషాయము తీసి అవసరము మేరకు కొంచం తేనె చుక్కలు కలిపి తాగితే జ్వరము తగ్గుతుంది. కడుపు లోను, పేగులలోని పుండ్లు తగ్గించే శక్తి బిల్వ ఆకులకు, ఫలాలకు ఉన్నది. మలేరియాను తగ్గించే గుణము బిల్వ ఆకులకు , ఫలాలకు ఉన్నది. బిల్వ ఫలం నుండి రసం తీసి దానికి కొద్దిగా అల్లం రసం కలిపి తాగితే రక్తసంబంధిత ఇబ్బందులనుండి ఉపశమనం కలుగుతుంది. బిల్వ వేరు, బెరడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి.

అవని

## అస్తమా ఉందా... చలికాలం వచ్చేసింది జాగ్రత్త



చలి కాలం వచ్చేసింది. వింటర్ అంటే చాలా మందికి ఇష్టం. ఉదయాన్నే మంచు పడుతూ ఉంటే ప్రకృతి ఎంతో అందంగా కనిపిస్తుంది. ఆ అందాన్ని పదాల్లో కూడా వర్ణించలేం.ఎక్కడ చూసినా పచ్చదనం.. మంచు మనసుకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఈ వింటర్ సీజన్‌లో పువ్వులు కూడా ఎక్కువగా పూస్తూ ఉంటాయి. అందులోనూ గ్రామాల్లో ఉండే అందమే వేరు. కానీ ఈ సమయంలో ఆస్తమా ఉన్న వారు మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వింటర్ సీజన్‌లో మొదటగా వచ్చే పండుగల్లో దీపావళి కూడా ఒకటి. దీపావళి కోసం ఎంతో మంది ఆతృతగా ఎదురు చూస్తూ ఉంటారు. బాణా సంచా కాల్చుతూ ఎంతో ఆనందిస్తారు. కానీ ఈ సమయంలో ఆస్తమా పేషెంట్లు మాత్రం ఖచ్చితంగా జాగ్రత్తలు పాటించాల్సిందే. ఈ సమయంలో మంచు కారణంగా ఆస్తమా కూడా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరి ఆస్తమా లక్షణాలు ఏంటి ఆస్తమా ఉన్నవారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**ఆస్తమా దగ్గు:**
నిరంతరంగా దగ్గు వస్తుంది, ఛాతీలో బిగుతుగా, ఒత్తిడి పడుతున్నట్టు ఉండటం, ఊపిరి తీసుకోవడంలో కూడా ఇబ్బందులు, ఎక్కువగా ఆయాసంగా ఉండటం, శ్వాస తీసుకునేటప్పుడు గర్ర్.. గర్ర్.. అంటూ శబ్దాలు రావడం, అలసట, నీరసం, నిద్రలేమి సమస్యలు, కఫం ఎక్కువగా పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

**బాణా సంచాకు దూరంగా ఉండండి:**
ఆస్తమా ఉన్నవారు బాణా సంచాకు దూరంగా ఉండాలి. టపాకాయలు కాల్చేటప్పుడు వచ్చే పొగను వీరు పీల్చడం వల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. కాబట్టి దీపావళి సమయంలో గది తలుపులు వేసుకుని వీరు లోపల ఉండటం మంచిది.

**మాస్క్ ధరించాలి:**
చలి కాలంలో ఆస్తమా ఉన్నవారు ఖచ్చితంగా మాస్క్ ధరించాలి. దీని వల్ల అలర్జీ సమస్యలు, పొంగ మంచు నుంచి మీకు రక్షణగా ఉంటుంది. మంచు సమయంలో బయటకు వెళ్లేటప్పుడు తలపై క్యాప్ పెట్టుకోవడం బెటర్.

**వాటర్ ఎక్కువగా తీసుకోవాలి:**
ఆస్తమా సమస్యలతో బాధ పడేవారు ఖచ్చితంగా గోరు వెచ్చని నీటిని తాగాలి. నీరు తాగడం వల్ల బాడీ హైడ్రేట్‌గా ఉంటుంది. ఆస్తమాతో బాధ పడేవారు వింటర్ సీజన్‌లో పొగ తాగడం, మద్యం తాగడం మానుకోవాలి.

## మీకు తరచూ ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పిగా అనిపిస్తుందా?



హెపటైటిస్ వ్యాప్తి రోజురోజుకూ పెరుగుతోంది. ఇది అంటు వ్యాధి. ఈ వ్యాధి ఇప్పుడు ప్రపంచంలో రెండవ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారతదేశం కూడా ఆందోళనకరమైన స్థితిలో ఈ వ్యాధి కేసులు పెరుగుతున్నాయి.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రతి రోజు సుమారు 3500 మంది ఈ ప్రాణాంతక వ్యాధి బారిన పడుతున్నారు. హెపటైటిస్ వైరస్ మానవ కాలేయంపై దాడి చేస్తుంది. అందులో హెపటైటిస్ బి, హెపటైటిస్ సి కారణంగా మరణించిన వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. అధిక మందికి హెపటైటిస్ బి సోకి మరణాల బారీన పడుతున్నారు.హెపటైటిస్ ఉన్నవారిలో 83 శాతం మందికి హెపటైటిస్ బి ఉందని గణాంకాలు చెబుతున్నాయి. హెపటైటిస్ కారణంగా మరణించిన వారిలో 17 శాతం మందికి హెపటైటిస్ సి సోకుతుంది. అయితే, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ మరణం కొన్ని సందర్భాల్లో మాత్రమే సంభవిస్తుంది.దీనికి చికిత్స చేయవచ్చు. ఈ రెండు వ్యాధులకు కూడా మార్కెట్‌లో సరిపడా మందులు ఉన్నాయి. హెపటైటిస్ ఒక అంటు వ్యాధి. మితిమీరిన ఆల్కహాల్, ధూమపానం, కొన్ని సందర్భాల్లో కొన్ని మందుల వినియోగం, అదనపు జంక్ ఫుడ్ తినడం ఈ వ్యాధికి దారి తీస్తుంది. ప్రధానంగా దీ, జ, జు ఈ 4 రకాల హెపటైటిస్‌లు ఆరోగ్యం పై దాడి చేస్తాయి. హెపటైటిస్ ఎ కలుషిత ఆహారం లేదా నీరు తీసుకోవడం ద్వారా వ్యాపిస్తుంది. హెపటైటిస్ బి శరీర ద్రవాలు, రక్తం, వీర్యం, యోని స్రావాల ద్వారా సంక్రమిస్తుంది. అయితే హెపటైటిస్ - ఒకే వ్యాధి కాదు.హెపటైటిస్ సి రక్తం ద్వారా వ్యాపిస్తుంది. హెపటైటిస్ డి ఇన్ఫెక్షన్ అంటు వ్యాధి. హెపటైటిస్ ఇ కలుషిత నీటి వల్ల వస్తుంది. అలసట, ముదురు రంగు మూత్రం, కడుపునొప్పి, మలం పాలిపోవడం, తినడానికి ఇష్టపడకపోవడం, చర్మం లేదా కళ్ళు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు

## ఉదయాన్నే ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా..?

శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి. దాని సహాయంతో మాత్రమే శరీరంలో నిండిన వ్యర్థాలు బయటకు వస్తాయి. మూత్రపిండాలు.. రక్తాన్ని ఫిల్టర్ చేయడం వంటి ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది.అటువంటి పరిస్థితిలో అన్ని అవయవాలు ఆరోగ్యంగా ఉంచుకునేందుకు చర్యలు తీసుకోవటం చాలా ముఖ్యం ఎప్పుడైనా మూత్రపిండాలలో (కిడ్నీ) ఏదైనా సమస్య ఉంటే, దానిని గుర్తించడం, వీలైనంత త్వరగా చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు.. దీర్ఘకాలం పాటు కిడ్నీ సమస్యను విస్మరించడం.. మూత్రపిండాల వైఫల్యానికి దారి తీస్తుంది.చాలా సార్లు కిడ్నీ సమస్యలు ఉదయాన్నే ఎక్కువగా కనిపిస్తాయి. మూత్రపిండాల వైఫల్యానికి సంబందించి ఉదయాన్నే కనిపించే 5 లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకోండి..



**ఉదయం వేళ నిద్రలేవగానే అలసట బలహీనత:** మీరు ఉదయం మేల్కొన్నప్పుడు అలసిపోయినట్లు లేదా బలహీనంగా ఉన్నట్లయితే, ఇది తీవ్రమైన సంకేతం కావచ్చు. కిడ్నీ సమస్యల కారణంగా శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని కారణంగా మీరు ఎల్లప్పుడూ ఉదయం నిద్రలేచిన తర్వాత అలసిపోయినట్లు అనిపించవచ్చు.

**మూత్రవిసర్జనలో మార్పులు:** ఉదయపు మూత్రం రంగు -పరిమాణం మీ మూత్రపిండాల ఆరోగ్యానికి ముఖ్యమైన సూచిక. మీ మూత్రం చాలా పసుపు, నురుగు లేదా అసాధారణ రంగులో ఉన్నట్లయితే లేదా మీరు తరచుగా మూత్ర విసర్జన చేయవలసి వస్తే అది మూత్రపిండాల సమస్యలకు సంకేతం కావచ్చు.

**కడుపు తిమ్మిరి:** మీరు ఉదయం నిద్రలేవగానే కడుపులో వాపు లేదా తిమ్మిరిని అనుభవిస్తే, అది మూత్రపిండాలు సరిగా పనిచేయకపోవడానికి సంకేతం కావచ్చు.

**చాలా దాహం వేయడం:** మీరు పొద్దున లేచినప్పుడు తరచుగా దాహం వేస్తూ ఉంటే, ఇది మరొక సంకేతం కావచ్చు. కిడ్నీ సమస్యల కారణంగా, శరీరంలో నీటి సమతుల్యత కొరవడుతుంది.. దీని కారణంగా మీరు మరింత దాహంగా ఉంటారు.

**దురద - చర్మ సమస్యలు:** కిడ్నీ సమస్యల కారణంగా, శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇది చర్మంపై దురద, దద్దుర్లు లేదా ఇతర సమస్యలను కలిగిస్తుంది. మీరు ఉదయం నిద్రలేవగానే చర్మంలో అసాధారణమైన దురదను ఎదుర్కొంటుంటే, దానిని అస్సలు విస్మరించకండి.

మార్కెట్

## గ్యాస్ సిలిండర్ నుంచి టెలికమ్యూనికేషన్ వరకు.. నవంబర్‌లో కీలక మార్పులు!

ప్రతి నెల ప్రారంభంలో గ్యాస్ సిలిండర్ నుండి ఆధార్ కార్డ్, క్రెడిట్ కార్డ్, టెలికాం వరకు వివిధ మార్పులు అవుతుంటాయి. దీని ప్రకారం, అక్టోబర్ ప్రారంభంలో కూడా అనేక మార్పులు జరిగాయి.నవంబర్ నెలకు మూడు రోజులు మిగిలి ఉన్నందున గ్యాస్ సిలిండర్ ధరలు, ఆధార్ కార్డు, క్రెడిట్ కార్డ్, టెలికమ్యూనికేషన్స్ తదితర అంశాల్లో పలు మార్పులు చేయబోతున్నట్లు సమాచారం. ఈ సందర్భంలో నవంబర్ నుంచి ఎలాంటి మార్పులు జరగబోతున్నాయో చూద్దాం.

గ్యాస్ సిలిండర్ ధర:
ప్రతి నెల ప్రారంభంలో చమురు కంపెనీలు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను సవరిస్తాయి. దీని ప్రకారం నవంబర్ 1 నుంచి గ్యాస్ సిలిండర్ ధరలో మార్పు ఉండబోతున్నట్లు సమాచారం. గృహావసరాల గ్యాస్ సిలిండర్ల ధరలు గత కొన్ని నెలలుగా యథాతథంగా ఉండడం గమనార్హం. నవంబర్ 1 నుంచి ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను మాత్రమే కాకుండా సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలను కూడా చమురు కంపెనీలు మార్చబోతున్నట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా CNG,ATF ధరలు తగ్గించాయి. దీనికి ప్రధాన కారణంగా పండుగ సీజన్‌గా భావించారు. ఈ పరిస్థితిలో నవంబర్ 1 నుంచి వీటి ధరల్లో మార్పు రావచ్చని భావిస్తున్నారు.

**SBI బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నియమాలు:**
ఎస్‌బీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ నిబంధనలలో నవంబర్ నుండి కొత్త మార్పులను తీసుకురావాలని యోచిస్తోంది. దీని ప్రకారం.. నవంబర్ 1 నుండి అసురక్షిత క్రెడిట్ కార్డులకు నెలవారీ ఫైనాన్స్ ఛార్జీ 3.75 శాతం వసూలు చేస్తుంది. అంతే కాకుండా ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్‌ని ఉపయోగించి విద్యుత్, గ్యాస్ వంటి యుటిలిటీల కోసం మీరు రూ.50,000 కంటే ఎక్కువ చెల్లిస్తే 1% రుసుము వసూలు చేయనున్నట్లు తెలుస్తోంది.

## సెకండ్ హ్యాండ్‌లో కారు కొంటున్నారా? లాభ నష్టాలు ఏంటో తెలుసా?

Second Hand Car: ఖరీదైన లగ్జరీ కారు కొనడం చాలా మందికి కల. కానీ ఆ కార్ల ధర ఎక్కువ కాబట్టి ఆ కల కలగానే మారుతుంది. ఆ కారణంగా చాలా మంది సెకండ్ హ్యాండ్ సేల్స్ కార్లను కొనుగోలు చేయాలని నిర్ణయించుకుంటారు.బడ్జెట్‌లో లగ్జరీ కారును కొనుగోలు చేయడానికి ఇది సులభమైన మార్గం. సెకండ్ హ్యాండ్ కారుతో మీకు కావలసిన లగ్జరీ కారును చౌకగా కొనుగోలు చేయవచ్చు. కానీ దాని ప్రతికూలతలు కూడా తెలుసుకోండి.సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారును కొనుగోలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారు కొనడం మీకు సరైనదా కాదా అనేది మీ అవసరాలను బట్టి మీరు నిర్ణయించుకోవాలి. సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారు కొనడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు తెలుసుకోండి.

**ఇది కూడా :**
సూపర్ స్కీమ్.. నెలకు రూ.1500 డిపాజిట్ చేస్తే చాలు.. చేతికి రూ.31 లక్షలు!



సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారు కొనడం వల్ల కలిగే ప్రయోజనాలు:
స్థోమత: సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేయడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనాల్లో ఒకటి మీరు కొత్త కారు కంటే తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఈ రోజుల్లో కొత్త లగ్జరీ కారు ధర చాలా ఎక్కువ. కొనాలంటే చాలా డబ్బు వెచ్చించాల్సి వస్తుంది. కానీ సెకండ్ హ్యాండ్ కారును కొనుగోలు చేయడం ద్వారా మీరు మీ బడ్జెట్‌కు అనుగుణంగా లగ్జరీ కారును కొనుగోలు చేయవచ్చు.
గొప్ప ఫీచర్లు: లగ్జరీ కార్లు మీకు సౌకర్యవంతమైన, సురక్షితమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించే అనేక గొప్ప ఫీచర్లను కలిగి ఉన్నాయి. ఇందులో పవర్ విండోస్, పవర్ స్టీరింగ్, సన్‌రూఫ్, లెదర్ సీట్లు, నావిగేషన్ సిస్టమ్, మ్యూజిక్ సిస్టమ్, మరెన్నో ఫీచర్లు ఉన్నాయి.
భద్రతా ఫీచర్లు: లగ్జరీ కార్లు మిమ్మల్ని, మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచడానికి అనేక భద్రతా లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. ఈ లక్షణాలలో కొన్ని ఎయిర్‌బ్యాగ్‌లు, యాంటీ-లాక్ బ్రేక్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ బ్రేక్‌ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ , ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ట్రాక్షన్ కంట్రోల్ సిస్టమ్, పార్కింగ్ సెన్సార్‌లు ఉన్నాయి.
నాణ్యత: లగ్జరీ కార్లలో ఉపయోగించే పార్టులు, మెటీరియల్స్ నాణ్యత చాలా బాగుంది. అందువల్ల సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారు చాలా మన్నికైనదిగా ఉంటుంది.

సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారు కొనడం వల్ల కలిగే నష్టాలు:
ఖరీదైన నిర్వహణ: లగ్జరీ కార్ల నిర్వహణ చాలా ఖరీదైనది. కారును ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయడానికీ, రిపేర్ చేయడానికీ చాలా డబ్బు వెచ్చించాల్సి వస్తుంది. అందుకే మీరు ఖరీదైన నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి.
కార్ పార్టులు: లగ్జరీ కార్ల కోసం విడిభాగాల కొరత ఉంటుంది. ఏదైనా దెబ్బతిన్నట్లయితే దాని పార్ట్స్ చాలా ఖరీదైనవి ఉంటాయి.
మైలేజీ: లగ్జరీ కార్లు చాలా తక్కువ మైలేజీని కలిగి ఉంటాయి. ఎక్కువ పెట్రోల్ వినియోగిస్తుంది. లగ్జరీ కారు కొనడం అంటే ఇంధనం కోసం చాలా డబ్బు ఖర్చు చేయడం.
పాత మోడల్: మీరు మీ బడ్జెట్‌కు అనుగుణంగా సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారును కొనుగోలు చేస్తుంటే, మీరు పాత మోడల్‌నే కొనుగోలు చేయాలి. దీని కారణంగా మీరు కొత్త మోడల్‌లో అందుబాటులో ఉన్న కొన్ని ఫీచర్ల ప్రయోజనాన్ని పొందలేరు.
సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారును కొనుగోలు చేయడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు తెలుసుకోవాలి. మీ బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని కారును క్షుణ్ణంగా తనిఖీ చేయడం ద్వారా మీరు ఉత్తమమైన సెకండ్ హ్యాండ్ లగ్జరీ కారును కొనుగోలు చేయవచ్చు.

## ఈ రీఛార్జ్ ప్లాన్లలో ప్రమాద బీమా.. ప్రకటించిన ఎయిర్ టెల్.. ఎంతో తెలుసా?




భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీలలో ఒకటైన ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు వైద్య బీమాను ప్రవేశపెట్టింది. ఎయిర్‌టెల్ ఈ ప్లాన్‌ను అమలు చేయడానికి లాంబార్డ్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది.బీమా ప్లాన్‌లను దాని 3 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లలో ప్రవేశ ఎట్టింది. ఎయిర్‌టెల్ ప్రవేశపెట్టిన ఈ ప్లాన్‌లోని ప్రత్యేకతలు ఏమిటి ? ప్రీపెయిడ్ ప్లాన్‌లలో ఈ బీమా అందించనుందో తెలుసు కుందాం.

**ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్న టెలికాం కంపెనీలు:**
కొన్ని రోజుల క్రితం జియోతో సహా టెలికాం కంపెనీలు తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను భారీగా పెంచాయి. టెలికాం కంపెనీలు ఊహించని విధంగా ధరలు పెంచడంతో యూజర్లు షాక్ కు గురయ్యారు. దీని కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన BSNLకి మారడం ప్రారంభించారు. ఈ పరిస్థితిలో వినియోగదారులను నిలుపుకోవడం కోసం జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాలుప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నాయి. ఆ విధంగా ఎయిర్‌టెల్ వినియోగదారులకు అద్భుతమైన ప్రత్యేక ఫీచర్‌ను అందించడానికి ప్లాన్ చేస్తోంది.ఎయిర్‌టెల్ తన 3 ప్రీపెయిడ్ ప్లాన్‌లలో వైద్య బీమాను అందించాలని యోచిస్తోంది. ఎయిర్‌టెల్ ప్రకారం.. ఈ బీమా పథకం ద్వారా ప్రమాదంలో మరణించిన వారికి రూ.1 లక్ష, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ.25,000 అందనుంది.

**బీమాను అందించే ప్రీపెయిడ్ ప్లాన్‌లు:**
ఎయిర్‌టెల్ రూ.239, రూ.399, రూ.969 ప్లాన్‌లలో ప్రమాద బీమా ప్రయోజనాలు చేర్చింది ఎయిర్‌టెల్. ఈ 3 ప్రీపెయిడ్ ప్లాన్‌లను ఉపయోగించి రీఛార్జ్ చేసుకునే కస్టమర్‌లు తమ వివరాలను, వ్యక్తిగత సమాచారాన్ని ఐసీఐసీఐ లాంబార్డ్ ఇన్సూరెన్స్ కంపెనీతో పంచుకోవడానికి ఎయిర్‌టెల్ టెలికామ్‌కు అధికారం ఇస్తారు. ఇది వారి బీమాను నిర్ధారిస్తుంది.

## సూపర్ స్కీమ్.. నెలకు రూ.1500 డిపాజిట్ చేస్తే చాలు.. చేతికి రూ.31 లక్షలు!

పొదుపు పథకాలు ప్రజల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఆర్థిక కొరత నుండి వారిని సురక్షితంగా ఉంచడంలో సహాయపడ తాయి. ఆర్థిక భద్రతను అందించే అటువంటి పథకం ప్రభుత్వ పోస్టాఫీసు సేవింగ్స్ స్కీమ్.ఈ పథకంలో రూ.1,500 పెట్టుబడి పెడితే రూ.31 లక్షల ఆదాయం పొందవచ్చు. ప్రత్యేక పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దీర్ఘకాలిక పెట్టుబడిపై మంచి రాబడిని పొందవచ్చు. ఆ స్కీమ్ ఏంటో, అందులో ఎలా ఇన్వెస్ట్ చేయాలో చూద్దాం.

**గ్రామ సురక్ష యోజన పొదుపు పథకం:**
మనిషి జీవితంలో పొదుపు అనేది చాలా ముఖ్యమైన విషయం. ప్రతి ఒక్కరూ సురక్షితమైన భవిష్యత్తు, స్థిరమైన ఆర్థిక వ్యవస్థ కోసం పొదుపు చేయాలి. దీంతో ప్రజాధనాన్ని కాపాడేందుకు ప్రభుత్వం, ప్రయివేటు సంస్థలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఆ పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం వల్ల కూడా మంచి రాబడులు వస్తాయి. అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన పొదుపు పథకం. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి వయోపరిమితి, పెట్టుబడి మొత్తం పరిమితి ఉంది.

**గ్రామ సురక్ష యోజన పథకం ప్రత్యేకతలు:**




ఈ గ్రామ సురక్ష యోజన పథకంలో పెట్టుబడి పెట్టడానికి వయోపరిమితి ఉంది. అంటే ఈ పథకంలో పెట్టుబడి పెట్టాలనుకునే వ్యక్తులు 19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. 19 ఏళ్లలోపు, 55 ఏళ్లు పైబడిన వారు ఈ పథకంలో పెట్టుబడి పెట్టలేరు. ఈ పథకంలో పెట్టుబడికి వయస్సు వంటి పరిమితి ఉంటుంది. దీని ప్రకారం, మీరు ఈ పథకంలో కనీసం రూ.10,000 నుండి గరిష్టంగా రూ.10 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు.
ఈ స్కీమ్‌లో పెట్టుబడిదారులు నెలవారీ, త్రైమాసిక, అర్ధ వార్షిక, వార్షికంగా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో ప్రీమియం చెల్లింపునకు 30 రోజుల వ్యవధి ఉంటుంది. వినియోగదారులు పాలసీ వ్యవధిని కోల్పోయినా మిగిలిన ప్రీమియం చెల్లించి పాలసీని పునరుద్ధరించుకునే సదుపాయాన్ని కూడా ఈ పథకంలో ఉంది.గ్రామ సురక్ష యోజన స్కీమ్ మెచ్యూరిటీ పీరియడ్ 55 ఏళ్లు, 58 సంవత్సరాలు, 60 ఏళ్లు.. ఇలా ఉంటుంది. మీ వయసును బట్టి ప్రీమియం ఎంచుకోవాల్సి ఉంటుంది.
ఉదాహరణకు ఒక వ్యక్తి 19 సంవత్సరాల వయసులో రూ.10 లక్షల ప్రీమియం ఎంచుకుంటే అతను 55 ఏళ్లు వచ్చే వరకు నెలకు రూ.1,515 లను ప్రీమియంగా చెల్లించాల్సి ఉంటుంది. అంటే రోజకు 50 రూపాయలు. అదే.. అతను 58 సంవత్సరాల వరకు పెట్టుబడి పెట్టాలని అనుకుంటే.. అప్పుడు నెలకు రూ.1,463 ప్రీమియం చెల్లించాలి. 60 సంవత్సరాల వరకైతే రూ.1,411 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

**రాబడి ఇలా..**
ఈ పథకంలో మీరు ఏన్నేళ్లు పెట్టుబడి చేశారనేదానిని బట్టి మీకు వచ్చే రాబడి ఉంటుందని గుర్తించుకోవాలి. మీరు 19 ఏళ్ల వయసు నుంచి 55 ఏళ్ల వరకు స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మీకు రూ.31.60 లక్షలు తిరిగి వస్తాయి.
అదే.. 19 నుంచి 58 ఏళ్ల వరకు పెట్టుబడి పెడితే 33.40 లక్షలు, 60 ఏళ్ల వరకైతే రూ.34.60 లక్షలు మెచ్యూరిటీ సమయంలో వస్తాయి.
ఈ మెచ్యూరిటీ సొమ్ము 80 ఏళ్లు నిండిన తర్వాత అందుతుంది.ఒకవేళ పాలసీదారుడు మధ్యలో మరణిస్తే.. మీ స్కీమ్, అప్పటి వరకూ చెల్లించిన ప్రీమియం ఆధారంగా నామినీకి చెల్లిస్తారు.
ఈ స్కీమ్‌ను ప్రారంభించిన మూడు సంవత్సరాల తరవాత పాలసీదారుడు స్వచ్ఛందంగా దీన్ని నిలిపేయవచ్చు.ఈ స్కీమ్?లో బోనస్ కూడా ఉంటుంది. అంటే.. మీరు డిపాజిట్ చేసే ప్రతి వెయ్యి రూపాయలకు సంవత్సరానికి రూ.60 బోనస్ వస్తుంది.

## రైస్ మిల్లర్లతో ఈపీఎఫ్ అధికారుల సమావేశం



**సుల్తానాబాద్,అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** కార్మికులకు ప్రభుత్వంద్వారాలభించే పలు ప్రయో జనాల ను జిల్లా నోడల్,ఎన్ ఫోర్స్ మెంట్ అధికా రులు ఏనుగు మోహన్ రెడ్డి, డీకే రావు,అవగాహ న కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలోని రైస్ మిల్ అసోసి యేషన్ కార్యాల యంలో అధ్యక్షులుఎర్రవెల్లి పురు షో త్తం రావు, అధ్యక్షతన నిర్వహించినసమావే శంలో రైస్ మిల్లర్లు,లేబర్ లకు సంయుక్తంగా అ వగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈ సం దర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా లేబర్ లకు కలిగే పలు ప్రయోజనాలను వివరించా రు. ప్రతి లేబర్, వర్కర్లకు తమ ఈ పి ఎఫ్, ఈ ఎస్ ఐ కలిగి ఉండాలని తద్వారా భవి ష్యత్తులో చేకూరే ప్రయో జనాలను వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశా న్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. నిధి ఆప్కేనికత్ ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహ నకల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మి ల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం తిరుప తిరెడ్డి, మిల్లర్లు జైపాల్ రెడ్డి, మినుపాల ప్రకాష్ రా వు,కొమురవెల్లి రాములు, కొమురవెల్లి శ్రీకాంత్,ప ల్ల వాసు,రైస్ మిల్లర్లు లేబర్లు తో పాటు పలువు రు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువతి మృతి



**మంథని అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** మంథని మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన సెగ్గెం శైలజ( 23) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం మంథని నుండి బట్టుపల్లి వైపు తన భర్త పిల్లలతో కలిసి బైక్ పై వెళుతుండగా వెనుక భాగం నుండి ఇసుక లారీ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఘటన స్థలాన్ని మంథని ఎస్ఐ రమేష్ పరిశీలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. దీంతో మంథని ఎస్ఐ కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## ఆసిఫాబాద్ శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలి

### -ప్రజా ఫిర్యాదు లో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం




**ఆసిఫాబాద్ అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో లోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల గత కొన్ని సంవత్సరాలుగా ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్నాయి , దానితో ఇంటర్ విద్యార్థులు డిగ్రీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, కాకతీయ యూనివర్సిటీ నియమ నిబంధనల ప్రకారం ఒకే ప్రాంగణంలో రెండు కళాశాలలో నిర్వహించడానికి వీలు లేదు కానీ ఈ కళాశాల యాజమాన్యం రూల్సుకు విరుద్ధంగా ఒకే ప్రాంగణంలో డిగ్రీ,జూనియర్ కళాశాల భవనము ఉన్నవి అందులోనే విద్యార్థులకు బోధన నిర్వహిస్తున్నారు. అంతేకాదు ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు కలిపి సబ్జెక్టుకు ఒకే లెక్చరర్ ను నియమించి విద్య బోధనలో చేయిస్తున్నారు, బైపిసి, బిఎస్సి గ్రూప్లోకి వేరు వేరు ప్రయోగ శాలలు ఉండాలి కానీ ఒకే ల్యాబ్ తో ఎలాంటి సౌకర్యాలు లేకుండా ల్యాబ్ ని నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు నష్టపోతున్నారు గ్రంథాలయం ఏర్పటు కూడా కూడా లేదు అదేవిధంగా వీటి పేరుతో విద్యార్థుల వద్ద నుంచి వేల రూపాయలు కళాశాల యాజమాన్యం వసూలు చేస్తుంది, విద్యార్థులను అడ్మిషన్ తీసుకునేటప్పుడు మీకు స్కాలర్షిప్లు ఇస్తామని నమ్మబలకి అడ్మిషన్లు తీసుకొని ఇప్పుడు ప్రభుత్వము స్కాలర్షిప్లు రియంబర్స్మెంట్ మాకు ఇవ్వడం లేదు అని విద్యార్థులను ఇబ్బంది పెడుతూ, కళాశాల ఫీజులు కట్టాలని విద్యార్థుల వద్ద నుంచి ఫీజులు వసూలు చేస్తున్నారనీ ఆరోపణలు వస్తున్నాయి, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలను వేరువేరు చోట్లో కొనసాగించే విధంగా, విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించి ఆ విధంగా కళాశాలల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదు విభాగంలో సోమవారం రోజున డిఆర్ఓ కి వినతి పత్రం సమర్పించి నారు , తక్షణమే ఈ సమస్యని పరిష్కరిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, తదితరులు పాల్గొన్నారు,

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి

### -కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరమే పరి ష్కరించే విధంగా చర్యలు తీసుకో వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతలమానేపల్లి మండలం బాబాసాగర్ గ్రామానికి చెందిన గోలెం గంగ చీపూరు దుబ్బా గ్రామ శివారులో గల పట్టా భూమిలో వంశపారంపర్యంగా తనకు రావాల్సిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్ పేట మండలం పోతేపల్లి గ్రామానికి చెందిన అల్లూరి అజయ్ కుమార్ తనకు కంటిచూపు లేనందున సదరం శిబిరంలో పరీక్ష నిర్వహించి ధృవపత్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన రైతులు తమ భూములకు సాగునీరు అందించాలని, వ్యవసాయ బోర్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన పవార్ రాము తన ఇంటి పైనుండి విద్యుత్ తీగలు ఉన్నందున తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం ఇందిరా నగర్ గ్రామానికి చెందిన పడిగల నరేష్ గతంలో తమ గ్రామం సింగరేణి భూ సేకరణలో పోయినందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

- అధికారులు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలి
- మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రాలని వినియోగించుకోవాలని వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని ఏఎంసి, ఎక్లాస్ పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన సన్న రకాలకు రూ.500బోనస్ ఇస్తామని అన్నారు. రైతులను రైస్ మిల్లర్లు ధాన్యంలో కోత విధించి ఇబ్బందులకు గురిచేస్తే ఏ మాత్రం ఉపేక్షించేది లేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు ఇప్పటి వరకు రూ.18వేల కోట్ల నిధులు విడుదల చేసి మాఫీ చేయడం జరిగిందని అన్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు త్వరలోనే వాటిని సరిదిద్ది మాఫీ చేస్తామని అన్నారు. రైతులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించే విధంగా రైతులకు మేలు చేసేందుకు డ్రోన్ ఫార్మింగ్ పైలట్ ప్రాజెక్టును మంథని నియోజకవర్గం లో చేపట్టబోతున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో సన్న, చిన్నకారు రైతులకు లాభం చేకూర్చే విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తోందని, ఇందుకోసం వ్యవసాయ అధికారులు రైతుల నుంచి సమాచారం సేకరిస్తున్నారని అన్నారు. రైతులకు ఎక్కడ కూడా ఏ ఇబ్బంది లేకుండా ఆనాడు కాంగ్రెస్ హాయాంలో గోదాంల నిర్మాణం చేపట్టుకున్నామని, ఇప్పుడు గోదాంల కెపాసిటి పెంచుకునేందుకు మరిన్ని గోదాంల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసే విధంగా నా వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్రంలోనే అధిక మొత్తంలో ధాన్యం సేకరిస్తామని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ రైతుల నుంచి సేకరణ చేపడతామని అన్నారు. ముందుగా మంత్రి శ్రీధర్ బాబుకు సింగిల్ విండో చైర్మన్ పాలకవర్గ సభ్యులు పుష్పగుచ్ఛం బొకె ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి శ్రీధర్ బాబుకు ఎద్దులబండితో కూడిన మెమోంటోను ఆయన అందజేశారు. ఈ వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా సహకార అధికారి శ్రీమాల, డిఎంఓ ప్రవీణ్ కుమార్, సివిల్ సప్లయి డిఎంశ్రీకాంత్ రెడ్డి, సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండశంకర్, నాయకులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, జనగామ నర్సింగరావు, అజీంఖాన్, చెన్నవేన సదానందం, పెండ్లిప్రభాకర్ రెడ్డి, మంథని సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు వికె రవి, నక్క నాగేంద్ర, చొప్పకట్ల హనుమంతరావు, కొట్టె పద్మ-రమేష్, ఏడిఏ అంజని, మార్కెట్ కమిటీ సెక్రటరి సతీష్, ఏఓ రామకృష్ణ, సంఘ సెక్రటరీ మామిడాల ఆశోక్ కుమార్,పెద్ద సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి... ప్రాణ దాతలుగా నిలవండి



**పెద్దపల్లి,అక్టోబర్ 20(నినాదం న్యూస్):** రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. సోమవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. రక్తదానం చేయడానికి అందరూ ముందుకు రావాలని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసే ప్రాణ దాతలుగా మారాలని సూచించారు.అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని కోరారు.సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోటున్నారని,రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు.ఈశిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 400 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని సీ.పీ. కొనియాడారు.అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డి.సి.పి.చేతన,పెద్దపల్లి ఏ.సి.పి.జి.కృష్ణ,ట్రాఫిక్ ఏ.సి.పి. నరసింహులు,పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,సుల్తానాబాద్ సి.ఐ. సుబ్బారెడ్డి,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది,లయన్స్ క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

## రాజ్య పురస్కార్ కి అర్హత సాధించిన గాయత్రి విద్యార్థులు



**పెద్దపల్లి,అక్టోబర్ 28(నినాదం న్యూస్):** రాజ్య పురస్కార్ కి అర్హత సాధించిన గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులను పెద్దపల్లి ఏసిపి కృష్ణ అభినందించారు.ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్,తెలంగాణ స్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల గోదావరిఖని లో వారం రోజుల పాటు నిర్వహించిన తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ ఫర్ గైడ్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన గైడ్స్ జి.వెన్నెల,జె.సాత్విక 8వ,జి.శ్రీజ,బి.శ్రీ హర్ష,అదీబా 7వ,విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపి రాజ్య పురస్కార్ కి అర్హత సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ విద్యార్థినులను,గైడ్ కెప్టెన్ స్రవంతిలను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే పిల్లలలో సమాజ సేవ చేయాలనే ఒక గొప్ప ఆలోచనని కలిగిస్తూ, తమ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థులలో సేవా భావాన్ని పెంపొందిస్తున్న గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులను అభినందించారు.

## మాట ఇచ్చాం...సన్న వడ్లకు 5 వందల బోనస్ అందిస్తాం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, అక్టోబర్ 28(నినాదం న్యూస్):** ఇచ్చిన మాట ప్రకారంసన్నవడ్లకు 5 వందల బోన స్ అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట వి జయ రమణారావు హామీ ఇచ్చారు.సోమవారం సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి,కోమండ్లపల్లి, నీరుకుల్ల,గట్టేపల్లి,కదంబాపూర్ గామాలతో పాటు, మండల కేంద్రంలోని శాస్త్రినగర్,పూసాలలో ఐకెపి, సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థాని క నాయకులతో,వ్యవసాయ అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న వడ్లకు 5వందల బోనస్ చెల్లిస్తున్నారని చెప్పారు.రైతులకు ఏక కా లంలో రూ. 2 లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ధీమావ్యక్తం చేశారు.వడ్ల క టింగ్, రైస్ మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు.రైతుసంక్షేమమేధ్యేయం గా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ను గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కా ర్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అ ధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సింగిల్ విండో చై ర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌ డ్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, జా నీ, శ్రీనివాస్, ఉస్తేం గణేష్, సతీష్ రావు, ఆనంద్ రావు, సతీష్ , రమేష్, చంద్రయ్య, సతీష్, రవి, సి ద్ద తిరుపతి,అజయ్, కనకయ్య, కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు రైతులు,మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి




**బెల్లంపల్లి అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ కు కాకా వెంకటస్వామి పేరు పెట్టాలని చేసిన కౌన్సిల్ తీర్మానాన్ని వెంటనే తొలగించాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతు ఆదివారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే,కలెక్టర్,మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలు, కూరగాయల మార్కెట్ సమస్యలు కోకొల్లలుగా ఉంటే వాటిని మరిచి కూరగాయల మార్కెట్ కు గడ్డం వెంకటస్వామి కాకాపేరు పెట్టాలని తీర్మానం చేయడం,అందులో అంబేద్కర్ గారి పేరు ప్రస్తావనలోకి వచ్చినప్పుడు ఎమ్మెల్యేతో సహా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మానం చేయాల్సి ఉండగా కాంగ్రెస్ నాయకుని పేరు తీర్మానించడం వారి అనాలోచిత విధానానికి నిదర్శనమని అన్నారు.ఎన్నో దశాబ్దాల నుండి దళిత నియోజకవర్గమైన బెల్లంపల్లి సామాజిక,విప్లవ,దళిత పోరాటాలకు కేంద్రం బిందువని,వ్యక్తుల పేరు కాకుండా వ్యవస్థ మార్పు కోసం దళితుల జీవితాల్లో వెలుగులు నింపిన పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ప్రపంచ మేధావి,రిజర్వేషన్ల ప్రధాత,రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ అందరివాడని,కొందరివాడు కాదని ఆయన పేరు కూరగాయల మార్కెట్ కు పెడితే ఈ నియోజక వర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,అన్ని పార్టీల, ప్రజా సంఘాల,కులసంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యా, వ్యాపార, వాణిజ్య, స్వచ్ఛందసంస్థలు ఏకీభవిస్తు హర్షిస్తారని అన్నారు.వెంకటస్వామి అనే వ్యక్తి బెల్లంపల్లికి చేసింది ఏమి లేదని,స్థానికుడు కూడా కాదని,ఎక్కడో హైదరాబాద్ లో నివసించిన వెంకటస్వామి పేరు అధికారం ఉంది కదా అని అధికార కాంగ్రెస్ నాయకుల మెప్పులు పొందడానికి మున్సిపల్ కౌన్సిల్ లో తీర్మానం చేయడం ఇది చాలా విడ్డురంగా ఉందని అన్నారు.దళిత నియోజకవర్గంలో ప్రపంచ మేధావి అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ఫలితాలను అనుభవిస్తు ఎన్నో దశాబ్దాల నుండి ఎస్సి నియోజకవర్గమైన బెల్లంపల్లి పట్టణంలోని కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టకపోవడం ఆయనను అవమానపరిచినట్లు అవుతుందని అంబేద్కర్ కు సముచిత స్థానం కల్పించకపోతే అంబేద్కర్ ను ఆరాధించే అంబేద్కర్ వాదుల మనోభావాలను దెబ్బ తీసినట్లు అవుతుందని,ఏ పార్టీ అధికారంలో ఉంటే అధికార బలం ఉంది కదా అని ఆ పార్టీ నాయకుల పేర్లు పెట్టడం సరైంది కాదని అన్నారు.సంబంధిత అధికారులు,బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు మరోసారి ఆలోచించి కూరగాయల మార్కెట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల,పట్టణ కార్యదర్శులు ఆరెపల్లి రమేష్,సతీష్, సాయి,శేఖర్,అరుణ్,రాకేష్,రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీగా పెద్దపల్లిలోనే కొనసాగాలి

### -కలెక్టర్కు వినతి పత్రం



**పెద్దపల్లి, అక్టోబర్ 28(నినాదం న్యూస్):** పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా పెద్దపల్లి కలెక్టరేట్ లోనే కొనసాగాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పాటు అనంతరం జిల్లా కలెక్టర్ అలుగు వర్షిణి పెద్దపల్లి పట్టణం అభివృద్ధి కొరకు పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా జీవో విడుదల చేసి రామగుండం ప్రాంతానికి పోవడం బాధాకరమన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో పెద్దపల్లి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ గా పెద్దపల్లి కలెక్టరేట్ లోనే కొనసాగాలని ఆ వినతి లో పేర్కొన్నారు.లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె సదానందం, పర్స సమ్మయ్య, మోర మనోహర్, ఎం. రాజ వీర్, కొప్పుల శ్రీనివాస్,పురుషోత్తం,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



**బెల్లంపల్లి అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి రైల్వే స్టేషన్ కు సమీపంలో ఉన్న చెట్ల పొదల్లో ఓ వ్యక్తి(34)చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని స్థానికులు సమాచారం అందించడంతో వెళ్లి పూర్తి వివరాలు సేకరించినట్లు తెలిపారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఎవరైనా గుర్తుపట్టినట్లయితే 8712656562,9908761617,9705875350 అనే సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

## సరస్వతీ నిలయంగా మంథనిని తీర్చిదిద్దుతాం

- చదువుతూనే విజ్ఞానం సాధ్యం
- ఉచిత డెంటల్, రక్త పరీక్షలను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 28( నినాదం న్యూస్):** మంథని పట్టణాన్ని సరస్వతి నిలయంగా మార్చుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. చదువుతోనే విజ్ఞానం సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎన్టిపీసీ ఆధ్వర్యంలో రోహిణి ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు ఉచిత డెంటల్ రక్తపరీక్షలను మంత్రి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపిల్లల దంతాల సమస్యలకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. దీర్ఘ కాలిక వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు .ఆరోగ్య మంథని లక్ష్యంగా అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.

ప్రతి విద్యార్థి చదువుకుని ఉన్నత స్థాయిలో అభివృద్ధి సాధించాలన్నారు. చదువు లేకపోతే జరిగిన అరాచకాలు ఎన్నో చూశామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులతో ఎదగాలని పిలుపునిచ్చారు. రామగిరి ఖిల్లా అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు మంజూరయినట్లు తెలిపారు. మంథని ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం అన్నారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ, తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కుటిల రాజకీయాలు మానుకో

## జివి రామకృష్ణ రావు జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు



**కరీంనగర్, అక్టోబర్ 28(నినాదం న్యూస్):** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కెటిఆర్ కుటుంబ సభ్యులు, మహిళలపై అగౌరవంగా నోరు అదుపు లేకుండా పిచ్చికూతలు కూసారంటూ ఆయన వ్యాఖ్యలను, జివి.రామకృష్ణారావు ఖండించారు. హైదరాబాద్లో కెటిఆర్ బావమరిది విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో పోలీసులు అక్రమంగా రైడ్ చేశారని, విందు కార్యక్రమాన్ని రేవ్ పార్టీగా వక్రీకరించారని మండి వడ్డారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసులు రైడ్ చేసిన వెంటనే కేంద్రహెూంశాఖ సహాయ మంత్రి స్పందిస్తూ ఆ పార్టీలో పాల్గొన్నవారందరిపై డ్రగ్స్, ఇల్లీగల్ యాక్టివిటీస్ అంటూ బ్లడ్ యూరిన్, లైవ్ డిటెక్ట్ టెస్టులు చేయాలంటూ నోరు అదుపు లేకుండా మాట్లాడారని మండివడ్డారు. కుటుంబ సభ్యులు, మహిళలను పిచ్చికూతలు కూస్తూ నిందించడం సరికాదని, నోరు జాగ్రత్తగా పెట్టుకోవాలన్నారు. బండి సంజయ్ పాటించే సనాతన ధర్మం మహిళలను అగౌరవపరచడమేనా? అని ప్రశ్నించారు. బ్లడ్, యూరిన్, లైవ్ డిటెక్ట్ టెస్టులన్నీ బండి సంజయ్ కె చేస్తే ఆయన బాగోతాలన్నీ బయటపడతాయన్నారు. హెూంమంత్రి స్థాయిలో ఉండి కచ్చితమైన సమాచారం లేకుండా కాంగ్రెస్ చేసిన ట్రోల్స్తో కెసిఆర్, కెటిఆర్ టార్గెట్గా ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన యూపి, మహారాష్ట్ర, పంజాబ్, గోవాలో అత్యధిక డ్రగ్స్ వాడకం ఉందని, ముందు ఆ ప్రాంతాల్లో డ్రగ్స్ కంట్రోల్ చేసుకోవాలన్నారు. బండి సంజయ్ కుటిల రాజకీయాలు మానుకోవాలన్నారు. పార్టీని రేవ్ పార్టీగా చిత్రీకరించి వారందరినీ కష్టడీకి తీసుకోవడం విచారకరమన్నారు. కాంగ్రెస్, బిజెపిలు కుమ్మక్కై వెన్నుపోటు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి డైరెక్షన్లో బిజెపి కార్యక్రమాలు చేస్తోందని, కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు బహిర్గతమ వుతున్నాయన్నారు.బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోకుంటే తీవ్రపరిణాలుంటాయని, కరీంనగర్ పార్లమెంటులో తిరగనివ్వమని,బేషరతుగా కెటిఆర్ కుటుంబ సభ్యులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్,మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నినాదం ఎఫెక్ట్

## విద్యుత్ తీగలు సరిచేసిన సిబ్బంది..



**మంథని అక్టోబర్ 28 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో **"ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా"** శుక్రవారం నినాదం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. సూరం రాజబాబు ఇంటి ముందు నుండి కరెంట్ పోల్స్ నుండి వెళ్లే వైరు కిందికి వేలాడుతుంది అనే స్థాని కులు నినాదం దృష్టికి తీసుకవచ్చారు. దీంతో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు కరెంటు వైర్ కు సపోర్ట్ వైర్ వేసి విద్యుత్ తీగలు సరి చేశారు. తమ సమస్యను వెలుగులోకి తీసుకోచ్చిన నినాదం పత్రికకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్, 28( నినాదం న్యూస్):** పశుగణన కార్యక్రమం పై సమగ్ర సమా చారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్స్ కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుందన్నారు. పశుగణన సమాచారం సేకరణ కొరకు మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు, ఉండగా, 81 మంది సూపర్వైజర్లు తోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహకరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుదరణ కార్యక్రమాన్ని పశు సంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు మరియు వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్లో భారత్ పశుదాన్ యందు నమోదు చేస్తారని చెప్పారు. పశువులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటల్లైజేషన్ ద్వారా పోర్టల్లో నమోదు చేస్తారని తెలిపారు. సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య మండల పశువైద్యాధికారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



**మహేశ్వరం, అక్టోబర్ 28(నినాదం న్యూస్) :** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, బడంగ్ పేట్ మున్సిపల్ ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గూడ 24వ డివిజన్ లో ఆర్విఆర్ కాలనీ యొక్క స్వాగత ద్వారాన్ని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. స్థానిక ప్రజలకు సమస్య తలెత్తకుండా చూడాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టులకు మేయర్ సూచించారు. స్థానిక నాయకులు పెద్దలు ఆమెకు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక దీపావళి శుభాకాం క్షలు తెలుపుతూ శాలువతో ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మేయర్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నియో జకవర్గం స్థానిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు వెనుక రామ్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, రాళ్ళ గూడెం శ్రీనివాస్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్ సోదరులు అభిమానులు పెద్దలు అభిమానులు పాల్గొన్నారు

### మహిళలను, బాలికలను వేధించే వారికి

# కఠిన చర్యలు తప్పవు : ఆసిఫాబాద్ షీ టీం




**ఆసిఫాబాద్ అక్టోబర్ 28(నినాదం న్యూస్):** సోమవారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థినులకు చట్టాలపై అవగా హన సదస్సును ఆసిఫాబాద్ షి టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా షి టీం ఇంచార్జ్ సునీత మాట్లాడుతూ వేధింపులకు గురైన వారు షీ టీం నెంబర్ 8712670564 లేదా డయల్ 100 కి సమాచారం అందించాల ని తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ.వి.శ్రీనివాస్ రావు, ఆదేశాల మేరకు , జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ప్రభాకర్ రావు గారి పర్యవేక్షణలో ఆసిఫాబాద్ జిల్లాలో షీటీమ్ ద్వారా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని లింగాపూర్ మండలంలో గల కె.జి.బి.వి పాఠశాల నందు విద్యార్థినులకు , మహిళలు మరియు పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై షి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీటీమ్ ఇంచార్జ్, సునీత మాట్లాడుతూ మహిళలు, పిల్లల రక్షణ మరియు భద్రత కోసం షీ టీమ్స్, భరోసా సెంటర్ పనిచేస్తున్నాయని తెలిపారు. ర్యాగింగ్ /ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ ఆత్మహత్యలు /డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలు, మహిళలను ఇబ్బందులకు గురి చేసేవారిపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ లేదా లైంగిక వేధింపులకు గురైనచో భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కొత్త వారిని గుడ్డిగా నమ్మవద్దని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక దురాచారాల నిర్మూలన, కుటుంబ అనుబంధాలు, సైబర్ నేరాలపై, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ డయల్ 1930 పై, మహిళలు మరియు బాలికలను ఎవరైనా వేధిస్తే ఆసిఫాబాద్ షి టీమ్ నంబర్ 8712670564 / డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళల గురించి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ సిబ్బంది మహిళ కానిస్టేబుల్స్ స్వప్న, శ్రీలత మరియు కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### సాయి పల్లవి అంటే..

# సాయి పల్లవే

### – ఆమె నటనకు ఫిదా...



నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివ కార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కాను కగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుం ది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమో షన్స్లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఏం చేశారంటే.. అమ రన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండి యాస్ మోస్ట్ ఫియర్లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధా రంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్లను ప్రారంభించే ముందు నేను నేష నల్ వార్ మెమోరియల్ని సందర్శించాలను కున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరా జన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం

### ప్లాస్టిక్ సర్జరీ వార్తలపై నయనతార మండిపాటు



హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్తోపాటు బాలీవుడ్లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.

## రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

సినిమా నినాదం



తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంఛైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్లో గ్లోబల్ బాక్సాఫీస్ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్డేట్ ఇప్పుడు మూవీ లవర్స్లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్గా రానున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇన్సైడ్ టాక్.

## ఖలేజా గురించి మాట్లాడితే గొడవపడేవాడిని : విజయ్ దేవరకొండ



మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం లక్కీ భాస్కర్. గత ఏడాది 'సార్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకీ అట్లూరి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మీనాక్షి చౌదరి హీరోయిన్గా నటిస్తుంది. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్తో పాటు పాటలు విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను హైదరాబాద్లో గ్రాండ్గా నిర్వహించారు మేకర్స్. ఇక ఈ ప్రీ రిలీజ్ వేడుకకు ముఖ్య అతిథులుగా రౌడి హీరో విజయ్ దేవరకొండతో పాటు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ వేడుకలో విజయ్ మాట్లాడుతూ.. తనకు సితార ఎంటర్టైనమెంట్స్తో మంచి అనుభందం ఉందని విజయ్ తెలిపాడు. పెళ్లి చూపులు మూవీ విజయం సాధించిన తర్వాత నా ఫస్ట్ చెక్ సితార ఎంటర్టైనమెంట్స్ నుంచి అందుకున్నాను.

## దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై స్పందించిన పవన్



కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీపై నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రియాక్టయ్యారు. ఆయనతో పాటు విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ కూడా తనదైన స్టైల్లో రెస్పాండ్ అయ్యారు. బీజేపీ, డీఎంకే సిద్ధాంతాలకు వ్యతిరేఖంగా ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేతకు పవన్, ప్రకాష్ ఎం చెప్పారంటే.. "నాకు రాజకీయ అనుభవం లేకపోవచ్చు. కానీ, నేను పాలిటిక్స్ విషయంలో భయపడడం లేదు" అంటూ విజయ్ ఆదివారం తన పార్టీ తొలి మహానాడులో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే దేశ నలుమూలల నుండి సినీ, రాజకీయ ప్రముఖులు విజయ్కి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా అభినందనలు తెలిపారు. పవన్ తన పోస్ట్లో " సిద్దులు, సాధువులకు నిలయమైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన విజయ్ కి నా హృదయపూర్వక అభినందనలు" అంటూ పోస్ట్ చేశారు.

## భారీ క్యూ ఉంది.. ఏదీ ఫైనల్ చేస్తారో

### చిరంజీవి ఒకే కోసం దర్శకుల ఎదురుచూపులు



చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం 'విశ్వంభర' చిత్రీకరణ తుదిదశలో ఉంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రావలసింది కానీ పలు కారణాలతో వెనక్కి వెళ్లింది. ఈ చిత్రం తర్వాత చిరంజీవి తదుపరి చిత్రం ఏంటనేది ఇప్పుడు చర్చ. ఈ విషయంపై చిరంజీవి కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 'విశ్వంభర' సంక్రాంతి తర్వాత విడుదల కాబట్టి చిరంజీవి కూడా నెక్ట్స్ ఏంటి అనే విషయంలో కూల్గా ఉన్నారు. అయితే ఆయనతో సినిమా కోసం పలు దర్శకులు, రచయితలు వాళ్ల పనులతో బిజీగా ఉన్నారు. చిరు సిగ్నల్ ఇస్తే సెట్స్ మీదకు వెళ్లడానికి కంగారుగా ఉన్నారు. రచయిత, దర్శకుడు బీవీఎస్ రవి చిరంజీవికి ఓ కథ చెప్పారు. అయితే దర్శకుడు మాత్రం ఆయన కాదు. మోహన్ రాజాతో కలిసి ఆయన వర్క్ చేస్తున్నారు. కథ దాదాపుగా సిద్ధమైంది. చిరు 'ఓకే' అంటే ప్రాజెక్ట్ సెట్ అయిపోయినట్లే. చిరంజీవి కోసం బీవీఎస్ రవి ఓ సామాజిక సందేశం నిండిన కథ రాశారట. 'ఠాగూర్' తరహా సినిమా అని, బలమైన సందేశంతో పాటు, కమర్షియల్ హంగులన్నీ ఉంటాయని తెలుస్తోంది.

# సాయి పల్లవికి నేను పెద్ద అభిమానిని

### దిగ్గజ దర్శకుడు మణిరత్నం





తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం నటి సాయి పల్లవిని ప్రశంసలతో ముంచెత్తాడు. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడిం చాడు. కోలీవుడ్ హీరో శివ కార్తికేయన్, నటి సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం అమరన్. ఇండి యాస్ మోస్ట్ ఫియర్లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ కథ ఆధారంగా ఈ సినిమా రానుండగా.. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమా దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్గా జరుపగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా దర్శకుడు మణిరత్నం వచ్చి మాట్లాడాడు. ఈ క్రమంలోనే సాయి పల్లవి గురించి మాట్లాడుతూ.. సాయి పల్లవికి నేను నేను పెద్ద అభిమానిని. తను అంటే చాలా ఇష్టమని. సమయం దొరికినప్పుడు కచ్చితంగా ఆమెతో సినిమా చేస్తానని మణిరత్నం వెల్లడించాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్గా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741